27-03-2025
గురువారం
మల్కాజిగిరి
jayabherinews

JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 187 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



## బెట్టింగ్ యాప్స్ మూలాలపై ప్రభుత్వం గురి

✍ జయభేరి, హైదరాబాద్, మార్చి 26 :

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న బెట్టింగ్ యాప్స్‌పై సీరియస్‌గా ఉంది తెలంగాణ ప్రభుత్వం. వీటిపై కన్నెర్ర చేసేందుకు ప్రత్యేకంగా సిట్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ అంశంపై అసెంబ్లీలో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి సిట్ ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. బెట్టి యాప్‌లు నిర్వహించినా, ఆడినా, ఆడించినా ప్రమోట్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఇప్పటికే వీటిని ప్రమోట్ చేసిన యూట్యూబర్స్, సినీ సెలబ్రెటీలకు నోటీసులు జారీ చేసింది. వారి కొందరు విచారణకు హాజరై ఎందుకు ఇలా చేయాల్సి వచ్చిందో చెప్పారు. ఇప్పుడు ఈ కేసులో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటే

...మిగతాది 2 లో

## ఆన్ లైన్ బెట్టింగ్స్ నియంత్రణకు చట్టం



✍ జయభేరి, విజయవాడ, మార్చి 26:

వాట్సాప్ గవర్నెన్స్ తో ఎన్నో ప్రభుత్వ సేవలు ప్రజలకు అందిస్తున్న ఏపీ ప్రభుత్వం ఆన్‌లైన్ బెట్టింగ్ నేరాలపై ఫోకస్ చేసింది. ఆన్లైన్ బెట్టింగ్‌ను ఆపేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఏపీ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్స్, క్రికెట్ బెట్టింగ్స్ ద్వారా ఒక్కరి జీవితం కాదు కుటుంబాలు సైతం నాశనం అవుతున్నాయని వీటికి చెక్ పెట్టాలంటే బెట్టింగ్ యాప్‌లపై ప్రత్యేక చట్టం అవసరమని చంద్రబాబు అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు కలెక్టర్లతో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న మూడో సమావేశం మంగళవారం ప్రారంభమైంది. రాష్ట్రంలో శాంతి భద్రతలు సహా పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో నేరాలకు అడ్డుకట్ట వేయాలని, లేకపోతే ప్రభుత్వ విశ్వసనీయతపై ప్రశ్నలు తలెత్తుతాయని ఉన్నతాధికారులకు సూచించారు. 'ఏపీలో ఇతర నేరాలు క్రమంగా తగ్గుతున్నా.. ఆర్థిక నేరాలు మాత్రం పెరిగాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక గంజాయి సాగు తగ్గింది. ఎక్కడైనా గంజాయి వినియోగం కనిపిస్తే కఠిన చర్యలు తీసుకోండి. టెక్నాలజీ వినియోగం పెంచడం ద్వారా సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్స్ లాంటి వాటికి చెక్ పెట్టాలి.సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు ప్రమోట్ చేస్తున్న ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ కు అడ్డుకట్ట వేయాలంటే ఏపీలో ప్రత్యేక చట్టం అవసరం.

...మిగతాది 2 లో



## ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి అని మేము అనలేమా..?

✍ జయభేరి, హైదరాబాద్ మార్చి 26:

శాసనసభలో అధికార పక్షంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ నిప్పులు చెరిగారు. కేటీఆర్‌ను ఉద్దేశించిన డిప్యూటీ సీఎం చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్‌తో పాటు హరీశ్‌రావు మిగతా సభ్యులు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, అమలు చేస్తామన్న సంక్షేమ పథకాలపై నిలదీసే హక్కు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీకి ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.

...మిగతాది 2 లో

## ఘాట్ కేసర్ కు మారనున్న గులాబీ మీటింగ్

✍ జయభేరి, హైదరాబాద్, మార్చి 26:

బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల్ని వరంగల్ బదులు ఘట్‌కేసర్‌లో నిర్వహించాలని ఆ పార్టీ భావిస్తోంది. తొలుత వరంగల్‌లో నిర్వహిస్తారని ప్రచారం జరగడంతో ఈ మేరకు స్థానిక బీఆర్ఎస్ నేతలు వరంగల్ రింగ్ రోడ్డును ఆనుకుని ఉన్న దేవన్నపేట, కడిపికొండ సమీపంలోని భట్టుపల్లి స్థలాన్ని కూడా పరిశీలిస్తున్నారు.అనూహ్యంగా పార్టీ అధినేత కేసీఆర్ సభ నిర్వహణ స్థలాన్ని మార్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. మేడ్చల మల్కాజ్ గిరి జిల్లా పరిధి ఘట్ కేసర్ సమీపంలో సభ

...మిగతాది 2 లో






## రాజీవ్ వికాస్ యోజన గైడ్ లైన్స్ రెడీ

✍ జయభేరి, హైదరాబాద్, మార్చి 26:

ఎట్టకేలకు రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి మార్గ దర్శకాలు విడుదల చేసింది తెలంగాణ ప్రభుత్వం. ఈ పథకం కింద జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈ బీసీ జనాభా ప్రాతిపదికన ఖరారు చేయాలని నిర్ణయించింది. కేటాయించిన లక్ష్యాలను కలెక్టర్లు.. మున్సిపాలిటీలు, మండలాల్లో సంక్షేమ వర్గాల జనాభా మేరకు యూనిట్లు మంజూరు చేయనున్నట్లు తెలిపింది.రేవంత్ సర్కార్ ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకానికి కీలక అడుగు పడింది. లబ్ధిదారుల ఎంపికపై రకరకాల ఊహాగానాలు వచ్చాయి. చివరకు వాటికి ఫుల్‌స్టాప్ పెట్టేసింది. దీనికి సంబంధించి ఇప్పటికే ప్రత్యేక పోర్టల్ (https://tgobmms.cgg.gov.in/) ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తోంది. వచ్చే నెల ఐదు వరకు వాటిని స్వీకరించనుంది. ఏప్రిల్ ఆరు నుంచి మే 20 వరకు దరఖాస్తుల

...మిగతాది 2 లో

## చిట్టీల సొమ్ముతో పరారైన పుల్లయ్య బెంగళూరులో అరెస్ట్

- చిట్టీల పేరిట రూ.100 కోట్లకు టోకరా
- హైదరాబాదులో ఇల్లు ఖాళీ చేసి పరారీ
- దాదాపు 2 వేల మంది నుంచి చిట్టీలు వసూలు
- సీసీఎస్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధితులు

✍ జయభేరి, హైదరాబాద్ :


గత నెలలో హైదరాబాదులో పుల్లయ్య అనే వ్యక్తి రూ.100 కోట్ల మేర చిట్టీల సొమ్ము వసూలు చేసి పరారైన సంగతి సంచలనం సృష్టించింది. దాదాపు 2 వేల మంది నుంచి అతడు చిట్టీల పేరుతో నగదు వసూలు చేసి, తిరిగి చెల్లించకుండా పారిపోవడంతో బాధితులు లబోదిబోమన్నారు. అతడిపై హైదరాబాద్ సీసీఎస్ పోలీస్ స్టేషన్ లో బాధితులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు... ఎట్టకేలకు చిట్టీల పుల్లయ్యను బెంగళూరులో అరెస్ట్ చేశారు. అతడితోపాటు రామాంజనేయులు అనే వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నారు. వారిద్దరినీ బెంగళూరు నుంచి హైదరాబాద్ తరలించారు. పుల్లయ్య స్వస్థలం అనంతపురం జిల్లా చందన లక్ష్మీపల్లి గ్రామం. హైదరాబాదులోని ఎస్సార్ నగర్ లో చిట్టీల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. రూ.5 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు చిట్టీలు నిర్వహిస్తుంటాడు. మొదట్లో చెల్లింపులు సక్రమంగా జరపడంతో ఖాతాదారులు మరింత పెరిగారు. ఇదే అదనుగా, అందినకాడికి వసూలు చేసుకుని ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోయాడు. 18 ఏళ్ల క్రితం నగరానికి వచ్చిన అతడు మొదట్లో అడ్డ మీద కూలీగా పనిచేశాడు.

## ఫ్లైట్లో వస్తారు.. ఏటీఎం కట్ చేసి లక్షలు దోచుకెళ్లిపోతారు

✍ జయభేరి, హైదరాబాద్, మార్చి 26:

ఉత్తరాదిలో కొన్ని గ్రామాల నుంచి డ్యూటీలకు వచ్చినట్లుగా దక్షిణాదికి వచ్చి దోపిడీలు చేసి మళ్లీ తమ స్వగ్రామాలకు వెళ్లిపోయే ముఠాలు చాలా ఉంటాయి. అలాంటి ముఠాల్లో ఒకటి హైదరాబాద్ పోలీసులకు చిక్కింది. మహేశ్వరం, రావిర్యాల్లో మార్చి ఒకటో తేదీన రెండు ఏటీఎంలలో డబ్బులు దోచుకెళ్లారు. ఏటీఎంలను కట్ చేసి.. చాలా నేర్పుగా లక్షలు కొట్టేసి వెళ్లిపోయారు. పోలీసులు ఈ పని ఎవరు చేశారో పూర్తి స్థాయిలో ఆరా తీశారు. కొన్ని వందల సీసీపుటేజీలు గుర్తించారు. ఇతర సాంకేతిక ఆధారాలను విశ్లేషించిన తర్వాత వారికి

...మిగతాది 2 లో




నేడు SHINE U AXIS CHIT FUND(Pvt Ltd)లో చేరండి
అధిక వడ్డీ నుండి విముక్తి పొందండి
NO AUCTION -only commitment Chits
we give Pvt chits 5 Lakhs chits/ 10 Lakhs chits/ 25 Lakhs Chit/ 50 Lakhs Chits (cheque and promissory note) Govt Employees/ Pvt employees/ Business people's own house in Hyderabad
చిట్స్ పేమెంట్ బిజినెస్ వారు రోజువారీ చెల్లింపు చేసే అవకాశం ఉంది
Chits Payment Business people's possibility to make daily payment
హైదరాబాద్ లో సొంత ఇల్లు ఉన్నా కంపెనీ వారికి/ వ్యాపారస్తులకు/ ప్రభుత్వ ఉద్యోగులు/ ప్రైవేట్ ఉద్యోగులు వారికి ష్యూరిటీ లేకుండా (చెక్కులు మరియు ప్రామిసరీ నోట్ పై) 5 లక్షల చిట్స్/ 10 లక్షల చిట్స్/ 25 లక్షల చిట్స్/ 50 లక్షల చిట్స్ ఇవ్వబడును
9848962799



## పొంచి ఉన్న ఆయిల్ సంక్షోభం

2 లో

## ఆస్తి పన్నుదారులకు తీపి కబురు

2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ప్రభుత్వం గురి

ప్రయోజనం లేదని గ్రహించిన ప్రభుత్వం మూలాలపై ఫోకస్ పెట్టింది. అందులో భాగంగా నిర్వాహకుల వివరాలపై ఆరా తీస్తున్నారు. వాటిని నేలకూలిస్తే తప్ప ఈ మహమ్మారి నుంచి విముక్తి లభించదని భావిస్తోంది. మత్తుపదార్థాలకు బానిసలు అవ్వొద్దనే ఇప్పటి వరకు ప్రచారం చేస్తూ వచ్చాయి ప్రభుత్వం. ఇప్పుడు అంతకంటే ఎక్కువ ప్రమాదకరంగా మారుతున్నాయి బెట్టింగ్ యాప్స్. ఎక్కువ మంది యువకులే ఈ దందాలో చిక్కుకొని అప్పులుపాలవుతున్నారు. వాటిని తట్టుకోలేక కొందరు మానసికంగా కుంగిపోతున్నారు. ఇంకొందరు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ప్రభుత్వం ఇప్పుడు సిట్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించడంతో అందులో ఎవరెవరు ఉంటారనే ఆసక్తి ఉంది. సిట్‌కు ఎలాంటి రూల్స్ ఉంటాయి. ఏ దిశలో కేసును తీసుకెళ్లనున్నారనేది ఇంకా తేలాల్సి ఉంది. కాలపరిమితి ఏమైనా విధిస్తారా అన్నది కూడా తెలియాలి. బెట్టింగ్ యాప్స్ కట్టడికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు రేవంత్‌రెడ్డి. యాప్‌లు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. అంతే కాకుండా వాటిని ప్రోత్సహించే వారిని కూడా ఉపేక్షించబోమని తేల్చి చెప్పారు. బెట్టింగ్ యాప్‌స్‌ను సినిమా, టీవీ, యూట్యూబ్ సెలబ్రెటీలు చాలా మంది ప్రమోట్ చేశారు. వాళ్లందరిపై కేసులు నమోదు అయ్యాయి. అగ్రనటులు కూడా ఈ కేసుల వలయంలో చిక్కుకున్నారు. ఈ లిస్ట్ పెరిగిపోవడంతో ప్రభుత్వం రూట్ మార్చింది. ప్రమోట్ చేసిన వారిపై చర్యలు తీసుకున్నంత మాత్రాన ప్రయోజనం ఉండటం లేదని గ్రహించింది. అందుకే బెట్టింగ్ యాప్స్ నిర్వాహకుల పని పట్టేందుకు సిద్ధమైంది. ఇప్పటికే పలువురును గుర్తించింది. త్వరలోనే వారికి నోటీసులు జారీ చేసే అవకాశం ఉంది. సిట్‌లు ఏర్పాటు చేయడం ప్రభుత్వాలకు రివాజుగా మారిపోతోంది. అప్పట్లో సినిమా ఇండస్ట్రీలో డ్రగ్స్ వాడకంపై కూడా ప్రభుత్వాలు సిట్‌లు వేశాయి. కానీ తర్వాత ఆ విషయమే మర్చిపోయింది. ఆ కేసు ఏమైందో పత్తా లేదు. ఇప్పుడు బెట్టింగ్ యాప్‌స్‌పై వేసే సిట్ కూడా అదే దారిలోకి వస్తుందా అనే అనుమానం కూడా ప్రజల్లో ఉంది.

## ఆన్ లైన్ బెట్టింగ్స్..

గేమింగ్ బెట్టింగ్, క్రికెట్, ఐపీఎల్ బెట్టింగ్, ఆన్లైన్ గ్యాంబ్లింగ్లను సైతం అరికట్టేలా బెట్టింగ్ యాక్ట్ చేయవలసిన అవసరం ఉంది. నేరస్తులు రోజు రోజుకు తెలివితేరిపోతున్నారు. సాక్షాలు దొరకకుండా తప్పులు చేసేది కొందరైతే, వాటిని వేరే వారిపై మోపేవారు మరికొందరు. మాజీమంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసు ను ఉదాహరణగా పేర్కొన్నారు. నేరాలు నియంత్రణలో టెక్నాలజీ వినియోగం బాగా పెరగాలి. టెక్నాలజీ ఉపయోగించి సైబర్ నేరాలను నియంత్రించాలి. అవసరమైతే కొన్ని సందర్భాలలో ప్రజల సహాయం తీసుకోవాలని' ఉన్నతాధికారులకు చంద్రబాబు సూచించారు.

**ఏపీలో తగ్గిన నేరాలు**

రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడటంతో పాటు నేరాల తగ్గుదలకు తాము ప్రత్యేక చర్యలు చేపట్టామని ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు. సీఎం చంద్రబాబుతో జరిగిన సమావేశంలో డీజీపీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ‘2014 మార్చి నుంచి 2025 ఫిబ్రవరి కాలంలో అంతకు ముందు ఏడాదితో పోల్చితే నేరాలు 17 శాతం తగ్గాయి. 75,500 సీసీటీవీలు ఏర్పాటు చేయడంతో పాటు 187 డ్రోన్లతో నిఘా పెంచాం. 2023 జూన్ నుంచి 2024 జనవరి నెల వరకూ మహిళలపై 18,114 నేరాలు జరిగాయి. అదే కూటమి ప్రభుత్వ హయాంలో 2024 జూన్ నుంచి 2025 జనవరి వరకూ 16,809 నేరాలు జరిగాయి. శక్తి యాప్ ద్వారా నిరంతరం రక్షణ కల్పిస్తూ చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రంలో గంజాయి సాగును వేల ఎకరాల నుంచి వందల ఎకరాలకు వచ్చేలా చేయగలిగాం. త్వరలో పూర్తిగా బంద్ కానుంది. గంజాయి స్మగ్లింగ్ కేసులలో 2,911 మందిని అరెస్టు చేశాం. గంజాయి రహిత ఏపీగా మార్చుతాం’ అని డీజీపీ అన్నారు. నేరాల నియంత్రణతో ప్రజలకు భరోసా కల్పించాలని మీ ‘లాఠీ టూ డేటా’ను మరింత ముందుకు తీసుకెళ్లాలని చంద్రబాబు సూచించారు.

## ఘట్ కేసర్ కు మారనున్న గులాబీ..

నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిసింది. ఈ మేరకు అక్కడి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని పరిశీలించాల్సిందిగా సూచించినట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. సభా స్థలం మార్పుపై అధికారికంగా పార్టీ నుంచి ఎలాంటి నిర్ణయం వెలువడనప్పటికీ.. ఘట్ కేసర్ ను ఫైనల్ చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ 2001 ఏప్రిల్ 27వ తేదీన ఆవిర్భవించగా.. పార్టీ ఏర్పడి 20 ఏళ్లు అవుతున్న సందర్భంగా 2021 నవంబర్ 29 దీక్ష దివస్ రోజున ‘విజయ గర్జన సభ’ పేరున భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు అప్పట్లో పార్టీ సన్నాహాలు చేసింది. ఈ మేరకు వరంగల్ నగర శివారులోని దేవన్నపేట సమీపంలో ఉన్న నిరుప్ నగర్ తండా స్థలాన్ని పరిశీలించారు. మొత్తంగా 1100 ఎకరాల్లో సభ నిర్వహించేలా ప్లాన్ వేశారు. అందులో 300 ఎకరాల్లో సభా ప్రాంగణం, నాలుగు చోట్లా 800 ఎకరాల్లో వెహికిల్ పార్కింగ్ కోసమని అంచనా వేశారు. కానీ అప్పటికే ఆ చుట్టుపక్కల మొత్తం రైతులు వరి, పత్తి, తదితర పంటలు సాగు చేసుకుంటుండగా, ఆ పొలాలన్నీ చదును చేసేందుకు ప్రయత్నించారు. దీంతో అక్కడి రైతులు తీవ్రంగా వ్యతిరేకించి, ఆందోళనలు చేపట్టారు. రోడ్డెక్కి నిరసనలు చేపట్టడంతో పాటు పొలాల వద్దే మకాం ఏర్పాటు చేసుకుని తమ భూములను చదును చేయకుండా కాపలా ఉన్నారు. అప్పటి ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు ఇలా.. ఎవరు వచ్చినా అడ్డుకుని తమ నిరసనను వెల్లగక్కారు. కాగా అప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడం, అంతలోనే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో విజయ గర్జన సభను పార్టీ వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. గతంలో విజయ గర్జన సభ రద్దు కాగా.. పార్టీ ఏర్పడి 25 ఏళ్లు అవుతున్న సందర్భంగా 2025 ఏప్రిల్ 27న నిర్వహించనున్న రజతోత్సవ సంబరాలను పార్టీ అధిష్టానం మరోసారి వరంగల్ నే ఎంచుకుంది. ఈ మేరకు కొద్ది రోజుల కిందట పార్టీ అధినేత కేసీఆర్ పార్టీ నేతలతో సమావేశమై వరంగల్ లో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆదేశించారు. దీంతో ఆ పార్టీ నేతలు దేవన్నపేట, భట్టుపల్లి ప్రాంతాల్లోని స్థలాలను పరిశీలిస్తున్నారు. అక్కడి రైతులతో మాట్లాడి స్థలాలను వెకెట్ చేయించే ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఇంతలోనే పార్టీ నిర్ణయం మారినట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్ రజతోత్సవ సంబరాలను హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్న మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా పరిధి ఘట్ కేసర్ లో నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు అక్కడి ఎమ్మెల్యే మల్లారెడ్డికి సమాచారం అందించినట్లు సమాచారం. సభ నిర్వహణకు స్థలం పరిశీలించాల్సిందిగా సూచించడంతో మల్లారెడ్డి ఈ మేరకు ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలిసింది. ఓ వైపు వరంగల్ లో సభ నిర్వహణ కోసం దేవన్నపేట సమీపంలో ప్రాంతాన్ని పరిశీలిస్తుండగా, మరో వైపు ఘట్ కేసర్ పేరు అనూహ్యంగా తెర మీదకు వచ్చింది. హైదరాబాద్ కు దగ్గర్లో ఉన్న ఘట్ కేసర్ లో నిర్వహిస్తారా.. లేదా గతంలో వరంగల్ విజయ గర్జన సభ క్యాన్సిల్ అయ్యింది కాబట్టి వరంగల్ లోనే నిర్వహిస్తారా అనేది హాట్ టాపిక్ గా మారింది. కాగా రెండు, మూడు చోట్ల స్థలాన్ని పరిశీలించి, ఎక్కడ అనుకూలంగా ఉంటే అక్కడే సభ నిర్వహించే అవకాశం ఉంటుందని పార్టీ నాయకులు అంటున్నారు. మరి పార్టీ అధినేత సభ నిర్వహణపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. ఏ స్థలాన్ని ఫైనల్ చేస్తారో చూడాలి.

## ఫ్లైట్లో వస్తారు..

అసలు క్లారిటీ వచ్చింది. వారి కోసం హర్యానాకు వెళ్లి ఖాకీ సినిమాలో ఛేజ్ చేసినట్లుగా చేసి.. నిందితుల్ని అరెస్టు చేసి తీసుకొచ్చారు. కేవలం మూడు అంటే 3 నిమిషాల్లో ఎటిఎం లో ఉన్న 29 లక్షలు కాజేసిన ఈ దొంగలను మీడియా ముందు ప్రవేశ పెట్టారు. గతంలో కుషాయిగూడ, BDL బానూర్, ఒడిశా లో ఏటీఎంలను కొల్లగొట్టారని పోలీసులు తెలిపారు. HDFC, SBI ఎటిఎం ల చోరీ కేస్ చేదించేందుకు చాలా కష్టపడ్డామని కమిషనర్ తెలిపారు. నిందితులు మొత్తం ఇతర రాష్ట్రాలకు చెందిన వారే ఎక్కువ కానీ.. హైదరాబాద్ కు చెందిన రాహుల్ అనే వ్యక్తి కీలక సూత్రధారిగా గుర్తించామన్నారు. హర్యానా లో ఉన్న ఒకే గ్రామానికి చెందిన నిందితులు .. నిర్మానుష్య ప్రదేశంలో ఉన్న ఏటీఎం లే వీరి టార్గెట్ చేసుకుంటారని పోలీసులుతెలిపారు. రావిర్యాల్ తో పాటు వరపర్తి, మైలార్దేవ్ పల్లి కొంగరకలాన్ వెళ్ళారు అక్కడ కూడా రెక్కి చేసి మార్చ్ 1 న రావిర్యాల లో ఏటీఎం లో ఉన్న 29.60 లక్షలు ఎత్తుకెళ్లారు. జులాయి సినిమా తరహా లో ఏటీఎం లో డబ్బులు కొట్టేసిన రాజస్థాన్ , హర్యానా ముఠా అని.. యూట్యూబ్ లో విడియో లు చూసి ఏటీఎం ను కట్ చేసినట్లుగా గుర్తించారు. మొత్తం 10 మందిని గుర్తించామని.. అందరూ రాజస్థాన్, హర్యానా కు చెందిన ముఠా సభ్యులన్నారు. ఏటీఎంను దొంగతనం చేసేందుకు ఫ్లైట్ లో ఒచ్చిన నిందితులు.. పని అయిపోయాక మళ్లీ ఫ్లైట్ లోనే వెల్లిపోయారు. సినిమా తరహా లో దొంగతనానికి యంత్రాలను ప్రత్యేకంగా కొనుగోలు చేసేవారు. మరో ఐదుగుర్ని అరెస్టు చేయాల్సి ఉంది. 4 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నారు.

# పొంచి ఉన్న ఆయిల్ సంక్షోభం

**పశ్చిమాసియాలో ఎలాంటి సంఘర్షణలు ఎదురైనా భారతీయ వాణిజ్య రంగానికి సంక్షోభం తప్పదు. చమురు, సహజ వాయువు, ఎరువులు, తదితర ముఖ్య అవసరాలు సరిగ్గా సరఫరా కాక, వాణిజ్యంలోనే కాదు, ప్రజల జీవన విధానంలో కూడా ఒడిదుడుకులు ఎదురవుతుంటాయి. ముఖ్యంగా చమురు సంక్షోభం సంభవిస్తే అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర ఒక్కసారిగా పెరిగిపోతుంది.**



**స్వదేశీ చమురు ఉత్పత్తి 2017 ఆర్థిక సంవత్సరంలో 36 మిలియన్ టన్నులు కాగా, 2024 నాటికి 29.4 మిలియన్ టన్నులకు తగ్గిపోయింది. వార్షిక రేటు 3%వరకు తగ్గుతూ వస్తోంది. ఈ తగ్గుదలకు అనేక కారణాలు దోహదం చేస్తున్నాయి. ఈ కొరతను అధిగమించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు 2019లో హైడ్రోకార్బన్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ లైసెన్సింగ్ (హెచ్ఇఎల్‌పి) వంటి ప్రక్రియను అమలుచేసే చర్యలను తీసుకుంది.ఎంపికైన చమురు క్షేత్రాల్లో తగిన సాంకేతిక విధానాలు అమలు చేసి చమురు ఉత్పత్తిని సాధించడమే ఈ విధానం లక్షం.**

మనకు ఎక్కువగా చమురును, గ్యాస్‌ను సరఫరా చేసేది రష్యా, ఇరాన్ దేశాలే. ఆయా దేశాల నుంచి సరఫరాకు ఆటంకాలు ఏర్పడితే మన దేశం భారీగా అంతర్జాతీయ మార్కెట్‌కు మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది. ఈ పరిస్థితుల్లో ఈ ఏడాది ఫిబ్రవరిలో రష్యా నుంచి మన దేశానికి ముడి చమురు దిగుమతులు రోజువారీ సరాసరిన (మిలియన్ పెర్ డే) 1.41 మిలియన్ బ్యారెళ్ల వంతున తగ్గిపోవడం ఆందోళన కలిగించే అంశం. జనవరి నాటికి రోజువారీ 1.49 మిలియన్ బ్యారెళ్ల వంతున తగ్గిపోగా అంతకన్నా ఇప్పుడు తగ్గడం గమనార్హం. కార్గో ట్రాకింగ్ ఏజెన్సీ వోర్టెక్స్ వివరాల ప్రకారం ఈ ఏడాది ఫిబ్రవరిలో రోజువారీ మొత్తం 4.77 మిలియన్ బ్యారెళ్లుగా చమురు దిగుమతులు జరిగాయి. జనవరిలో రోజువారీ మొత్తం 4.76 మిలియన్ బ్యారెళ్ల చమురు దిగుమతులు కాగా పెద్దగా మార్పు లేదు. అయితే ఈ మార్చి, ఏప్రిల్ నెలల్లో మరింతగా చమురు దిగుమతులు క్షీణిస్తాయని వోర్టెక్స్ చెబుతోంది. దీనికి కారణం అమెరికా ఆఫీస్ ఆఫ్ ఫారెన్ అసెట్స్ కంట్రోల్ (ఒఎఫ్‌ఎసి) జనవరి 10 న విధించిన ఆంక్షలే. అయితే ఈ లోటును పశ్చిమాసియా దేశాలు భర్తీ చేస్తాయని ఎపిఎసి అనాలిసిస్ వోర్టెక్స్ అధినేత ఇవాన్ మేథ్యూ వెల్లడించారు. రష్యా చమురు ఉత్పత్తిదారులైన గాజ్‌ప్రోమ్ నెఫ్ట్, సర్గుట్ నెఫ్ట్ గ్యాస్‌లతో పాటు దాదాపు 180 ట్యాంకర్లపై తాజాగా జనవరి 10న అమెరికా ఆంక్షలు విధించింది. రష్యాకు రెవెన్యూ రాకుండా అడ్డుకోవడమే దీని వెనుక ఉన్న ఆంతర్యం.

ఉక్రెయిన్‌పై యుద్ధం సాగించడానికే రష్యా ఈ ఆదాయాన్ని ఖర్చు పెడుతోందని అమెరికా ఆరోపిస్తోంది. ఫలితంగానే రష్యా చమురు కార్గో నౌకలు ఫిబ్రవరి 27 నాటికి అమెరికా ఆంక్షల సుడిలో చిక్కుకోవలసి వచ్చింది. 2024 మొదటి ఏడు మాసాలు (జనవరి జులై) ఇజ్రాయెల్, జోర్డాన్, లెబనాన్ దేశాలకు భారత్ నుంచి వాణిజ్యంలో సంఘర్షణలు తప్పలేదు. భారత్ నుంచి ఇజ్రాయెల్‌కు 63.3 శాతం వరకు ఎగుమతులు పతనమయ్యాయి. దీని విలువ 1.3 బిలియన్ డాలర్లు. ఆర్గానిక్ కెమికల్స్, పెట్రోలియం ఉత్పత్తులు, డైమండ్స్, ఎగుమతులకు గండి పడిందని వాణిజ్య విభాగం వెల్లడించింది. అలాగే జోర్డాన్‌కు ఎగుమతుల్లో 38 శాతం అంటే 638 మిలియన్ డాలర్ల వరకు, లెబనాన్‌కు 7% అంటే 198 మిలియన్ డాలర్ల వరకు ఎగుమతులు పతనమై భారత్‌కు నష్టాలు సంభవించాయి. 2024 వరకు అంతకు ముందు ఏడేళ్లుగా ఏటా 3% వంతున ముడిచమురు ఉత్పత్తిలో తగ్గుదల కనిపిస్తోంది. ఉత్పత్తిలో తగ్గుదల ఉంటున్నా వినియోగం పెరుగుతుండడంతో భారత్ దిగుమతులపై ఎక్కువగా ఆధారపడవలసి వస్తోంది. 2017 నుంచి 2024 వరకు 86 నుంచి 89 శాతం వరకు దిగుమతులపైనే దేశం ఆధారపడవలసి వచ్చింది.

భారత ఇంధన వినియోగ చిత్ర 2024 ఆర్థిక సంవత్సర నివేదికలో ఇదో భాగం. దేశం ఇంధనాన్ని సేకరించడం, ఉత్పత్తి, వినియోగం తాలూకు ఆమూలాగ్ర డేటాను ఈ నివేదిక అందిస్తోంది. కేంద్ర ఇంధన మంత్రిత్వశాఖ నేతృత్వంలో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫీషియెన్సీ (బిఇఇ) ఈ నివేదికను రూపొందించింది. 2024 ఆర్థిక సంవత్సరంలో మొత్తం సరఫరా అయిన ఇంధనం 910 మిలియన్ టన్నులు కాగా, ఇందులో బొగ్గు నుంచి 60%, చమురు నుంచి 28%, గ్యాస్ నుంచి 7%, శిలాజేతర వనరుల నుంచి 5% సరఫరా అయింది. స్వదేశీ చమురు ఉత్పత్తి 2017 ఆర్థిక సంవత్సరంలో 36 మిలియన్ టన్నులు కాగా, 2024 నాటికి 29.4 మిలియన్ టన్నులకు తగ్గిపోయింది. వార్షిక రేటు 3% వరకు తగ్గుతూ వస్తోంది. ఈ తగ్గుదలకు అనేక కారణాలు దోహదం చేస్తున్నాయి. ఈ కొరతను అధిగమించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు 2019లో హైడ్రోకార్బన్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ లైసెన్సింగ్ (హెచ్ఇఎల్‌పి) వంటి ప్రక్రియను అమలుచేసే చర్యలను తీసుకుంది. ఎంపికైన చమురు క్షేత్రాల్లో తగిన సాంకేతిక విధానాలు అమలు చేసి చమురు ఉత్పత్తిని సాధించడమే ఈ విధానం లక్షం.

చిన్న, మధ్యతరహా స్థాయిలో చమురు పరిశోధనలను కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ద్వారా ఆయా సంస్థలను ప్రోత్సహిస్తోంది. ప్రభుత్వ నిర్వహణలోని ఒఎన్‌జిసి, ఆయిల్ ఇండియా సంస్థలు క్రమంగా 65 శాతం, 11 శాతం వరకు 2023, 2024 సంవత్సరంలో చమురును అందించగలిగాయి. మిగతా 24 శాతం ముడిచమురు ఉత్పత్తి ప్రొడక్షన్ షేరింగ్ కాంట్రాక్ట్ (పిఎస్‌సి) లేదా రెవెన్యూ షేరింగ్ కాంట్రాక్ట్ (ఆర్‌ఎస్‌సి) ద్వారా లభించింది. 2024 ఏప్రిల్ 1 నాటికి సమతుల్యతలో తిరిగి పొందగలిగిన చమురు నిల్వలు 671.4 మిలియన్ టన్నులుగా భారత్ అంచనా వేసింది. అంతకు ముందు సంవత్సరం నాటి 669.47 మిలియన్ టన్నుల నిల్వలతో పోల్చుకుంటే 0.3 శాతం ఎక్కువ. స్వదేశీ చమురు ఉత్పత్తి కన్నా డిమాండ్ ఎక్కువగా ఉండడంతో చమురు దిగుమతులపై ఆధారపడడం మరింత ఎక్కువ అవుతుందని ఫిచ్ రేటింగ్స్ అంచనా వేస్తోంది. ప్రపంచంలోనే మూడో అతి పెద్ద చమురు దిగుమతి దారైన భారత్ 2024లో 234 మిలియన్ టన్నుల చమురును సేకరించుకోగలిగింది. సరఫరా కావలసి చమురులో 86% 2017లోను, 89% 2024 లోనూ దిగుమతి చేసుకోవలసి వచ్చింది. కొవిడ్ మహమ్మారి సమయంలో చమురు దిగుమతులు తాత్కాలికంగా 202122 లో తగ్గాయి. భారీ స్థాయిలో దిగుమతి చేసుకున్నామంటే రిఫైన్డ్ పెట్రోలియం ఉత్పత్తుల వినియోగం భారీగా పెరుగుతున్నట్టే భావించక తప్పదు. 2024 ఏప్రిల్ 1నాటికి ఏడాదికి 256.8 మిలియన్ టన్నుల చమురును రిఫైనింగ్ చేసే సామర్థం భారత్‌కు ఉందని తేలింది. దీంతో ప్రపంచంలో అమెరికా, చైనా, రష్యా తరువాత నాలుగో రిఫైనర్‌గా భారత్ నిలుస్తోంది.

## రాజీవ్ వికాస్ యోజన

పరిశీలన ఉంటుంది. ఎంపికైన లబ్ధిదారులకు తెలంగాణ ఆవిర్భావం రోజు జూన్ 2 నుంచి మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేయనుంది ప్రభుత్వం. ఐదు లక్షల మందికి స్వయం ఉపాధి కల్పించాలనేది ప్రభుత్వ లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ స్కీమ్‌కు సంబంధించి యువతీ యువకుల అర్హతలు, వయో పరిమితి, ఆదాయ పరిమితి, యూనిట్లకు ఇచ్చే రాయితీలు, దరఖాస్తు ప్రక్రియ, ఎంపిక విధానం వంటి అంశాలపై మార్గదర్శకాలను జారీ చేసింది. రూ.50 వేలలోపు యూనిట్‌కు 100 రాయితీ ఇవ్వనున్నట్లు క్లారిటీ ఇచ్చేసింది. మిగతా యూనిట్లకు కూడా 70 నుంచి 90 వరకు రాయితీ ప్రకటించింది. రాజీవ్ యువ వికాసం పథకం కుటుంబంలో ఒక్కరికే మాత్రమే వర్తించనుంది. ఎంపికైన అర్హుల వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలకు మించకూడదు. ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాల్సిందే. దరఖాస్తుతో పాటు రేషన్ కార్డు వివరాలు కచ్చితంగా నమోదు చేయాల్సిందే. రేషన్‌కార్డు లేకుంటే మీసేవ ద్వారా జారీ చేసిన ఆదాయ ధ్రువీకరణ పత్రం ఉండాలి. ముఖ్యంగా తెలంగాణ ఏర్పాటైన తర్వాత జారీ చేసిన కుల ధ్రువీకరణ పత్రాలను పరిగణనలోకి తీసుకుంటారు. దరఖాస్తు సమయంలో పాస్‌పోర్టు సైజు ఫొటోను అప్‌లోడ్ చేయాలి. ట్రాన్స్‌పోర్టు విభాగానికి చెందినవారైతే డ్రైవింగ్ లైసెన్సు ఉండాలి. అదే వ్యవసాయ అనుబంధ యూనిట్లకు పట్టాదారు పాసు పుస్తకం తప్పనిసరి. దివ్యాంగులు అయితే సదరు సర్టిఫికెట్‌ను సమర్పించాలి. వ్యవసాయేతర స్కీమ్‌కు జులై 1, 2025 నాటికి 2155 ఏళ్ల మధ్య వయసు ఉండాలి. వ్యవసాయ, దాని ఆధారిత పథకాలకు 2160 ఏళ్లు ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, బీసీ ఫెడరేషన్, మైనారిటీ, క్రిస్టియన్ మైనారిటీ ఫెడరేషన్ల సభ్యులు, ఈ బీసీ వర్గాల వారు రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. అయితే వారి వయసు 21 నుంచి 55 ఏళ్లు ఉండాలి. రాయితీలు యూనిట్ విలువను బట్టి మారుతూ ఉంటోంది. రాయితీపోగా మిగతా మొత్తాన్ని బ్యాంకు రుణం ద్వారా లబ్దిదారుడికి అందజేస్తారు. లబ్ధిదారుడి వాటా అనేది ఉండదు. యూనిట్ విలువ రూ.50 వేలలోపు ఉంటే ప్రభుత్వమే 100 శాతం రాయితీ ఇస్తుంది. అదే రూ.50,001 నుంచి రూ.లక్ష వరకు 90 శాతం రాయితీ, రూ.1,00,001రూ.2లక్షలకు 80 శాతం రాయితీ ఇవ్వనుంది. ఇక రూ.2 లక్షలపైన విలువ వాటికి 70 శాతం రాయితీ లభించనుంది.

## ఓటుకు నోటు దొంగ

మేం సభను ప్రోవోక్ చేయాలనుకుంటే చేయొచ్చు.. 30 శాతం కమీషన్ అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే అంటున్నారు. 20 శాతం కమీషన్ అని సచివాలయంలో ధర్నాలు చేస్తున్నారు అని కేటీఆర్ అన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందిస్తూ.. ఒళ్లు దగ్గర పెట్టుకోని మాట్లాడాలని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్‌తో పాటు హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు. అనంతరం కేటీఆర్‌కు మాట్లాడేందుకు స్పీకర్ అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 2009 నుంచి కలిసి పనిచేస్తున్నాం. ఆయన డిప్యూటీ స్పీకర్‌గా ఉన్నప్పుడు నేను తొలిసారి ఎమ్మెల్యేగా వచ్చాను. ఆయనతో మాకు ఫ్రెండ్‌షిప్ ఉంది. గత 16 ఏండ్ల నుంచి ఆయనతో కలిసి పని చేస్తున్నాం. భట్టి గారంటే గౌరవం ఉంది. పెద్దన్నలాగా గౌరవిస్తాం. ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి అని మేము అనలేమా? అని కేటీఆర్ ప్రశ్నించారు. 30 శాతం కమీషన్లు తీసుకుంటున్నారని జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. దాని మీద చర్య తీసుకోండి అని రెవెన్యూ మినిస్టర్‌ను కోరాను. 20 శాతం కమీషన్లు తీసుకుంటున్నారని కాంట్రాక్టర్లు సచివాలయంలో ధర్నా చేశారు. దాని మీద చర్య తీసుకోమని అడిగాను. రేవంత్ రెడ్డి రూ.50 కోట్లు ఇచ్చి పీసీసీ అధ్యక్ష పదవి కొనుకున్నాడని కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్న మాటలు మేము అనలేమా? అని కేటీఆర్ ప్రశ్నించారు.

## ఆస్తి పన్నుదారులకు తీపి కబురు

✍ జయభేరి, హైదరాబాద్, మార్చి 26:

తెలంగాణ ప్రభుత్వం నగర, పట్టణ వాసులకు శుభవార్తచెప్పింది. జీహెచ్ఎంసీ పరిధిలోమాదిరిగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఆస్తిపన్ను చెల్లింపులపై భారీ రాయితీని ప్రకటించింది. 90 శాతం వడ్డీ మాఫీతో ఒకేసారి పన్ను బకాయిలు చెల్లించుకునే అవకాశం కల్పించింది. గృహ వినియోగదారులకు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఆస్తి పన్ను చెల్లింపులకు భారీ రాయితీని ప్రకటించింది. ఏపీలో 50 శాతం కాగా, తెలంగాణ 90శాతం వరకు ఆఫర్ ఇచ్చింది. తెలంగాణలో అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీ వాసులకు శుభవార్త. ఆస్తి పన్ను బకాయిలను క్లియర్ చేయడానికి వన్ టైమ్ స్కీమ్ ప్రకటించింది. 202425 ఏడాదికి 90 శాతం వడ్డీ మాఫీతో ఒకేసారి పన్ను బకాయిలు చెల్లించుకునే ఛాన్స్ కల్పించింది. ఈ పద్ధతి ఇప్పటివరకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మాత్రమే అమలు చేస్తోంది. ఈ అవకాశ ఇక అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద ఆస్తి పన్నుపై 90 శాతం బకాయి వడ్డీని మాఫీ చేయనుంది. మార్చి 31 వరకు ఆస్తి పన్నుతోపాటు వడ్డీ కేవలం 10 శాతం చెల్లించే వారికి ఈ నిర్ణయం వర్తిస్తుందని ఆదేశాల్లో పేర్కొంది. జీహెచ్ఎంసీ తరహాలో అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఆస్తి పన్నుపై 90 శాతం బకాయి వడ్డీని మాఫీ చేసే అవకాశాన్ని కల్పిస్తూ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అవకాశాన్ని గృహ వినియోగదారులు ఉపయోగించుకోవాలని కోరింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఓటీఎస్ స్కీమ్ అమల్లో ఉంది. చాలామంది ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నారు. ఆపై పన్నులు చెల్లిస్తున్నారు కూడా. గతేడాది ఓటీఎస్




స్కీమ్‌ను తీసుకొచ్చింది ప్రభుత్వం. దీనివల్ల ఎంతో మంది ఆస్తి పన్ను చెల్లించేందుకు ముందుకొచ్చారు. ఈ విషయాన్ని అధికారులు గుర్తు చేస్తున్నారు. ఈసారీ సిటీ ప్రజల నుంచి మాంచి స్పందన వస్తోందని చెబుతున్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో కూటమి సర్కార్ ఆస్తి పన్ను బకాయిదారులకు శుభవార్త చెప్పింది. ఏపీ వ్యాప్తంగా కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు, నగర పంచాయతీల పరిధిలోని భవనాలకు ఆస్తి పన్నుతోపాటు పాత బకాయిలపై వడ్డీని 50 శాతం మాఫీ చేస్తున్నట్లు ప్రకటించింది. ఖాళీ స్థలాలకు సైతం ఇది వర్తించనుంది. 202425 సంవత్సరానికి చెల్లించాల్సిన వడ్డీ, బకాయిలు 50 శాతం మార్చి 31లోగా చెల్లించేవారికి మాత్రమే ఈ స్కీమ్ వర్తించనుది. ఈ మేరకు ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు కోట్ల రూపాయల ఆస్తి పన్ను బకాయిల వసూళ్ల కోసం రాయితీ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఈ అవకాశాన్ని గృహ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించింది.

# విశ్వవిద్యాలయ భూములను కాపాడాలని అభ్యర్థన

- సిపిఐ శాసన మండలి సభ్యులు "నెల్లికంటి సత్యం" ని కలిసి వినతి పత్రం అందజేసిన హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘ నాయకులు
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయ భూముల వేలం ప్రక్రియ వెంటనే ఆపాలి
- సిపిఐ శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం

**జయభేరి, హైదరాబాద్ :**



హిమాయత్ నగర్, సిపిఐ రాష్ట్ర కార్యాలయం, మఖ్దుం భవన్ లో బుధవారం తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యంతో హైదరాబాద్ కేంద్ర విశ్వ విద్యాలయ విద్యార్థి సంఘ నాయకులు సమావేశమ య్యారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యద ర్శి పుట్ట లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు. కేంద్ర విశ్వవిద్యాలయ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (TSIC) శేరిలింగంపల్లి మండల పరిధిలో సెంట్రల్ యూనివర్సిటీకి సంబం ధించిన భూమి 400 వందల ఎకరాలను వేలం వే యనున్నట్లు ప్రకటించింది. భూమి అంచనా విలువ 10 వేలకోట్లు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు, వారి అభివృద్ధి కోసమని చెప్పుకునే ప్రయత్నం చేస్తు న్నది, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక వైపు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పూర్తిగ ప్రభుత్వ రంగ సంస్థలను, భూములని కార్పొరేట్లకు అమ్ముతున్నారని, దేశాన్ని తాకట్టు పెడుతున్నారని, నిత్యం చెపుతున్నప్పటికీ, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అని చెప్పు కుంటూ ప్రభుత్వ విద్యాసంస్థల భూముల అమ్మకాలు చేపట్టడం బాధాకరమని తెలియజేసారు.అట్టి భూమి భవిష్యత్తులో విద్యార్థుల శ్రేయస్సు కోసం, వారి పరి శోధనలు జరుపుకోవడానికి ఉపయోగపడేల ప్రభు త్వాలు కృషి చేయాలని అన్నారు, తక్షణమే ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే విధంగా తమరు చొరవ చూపాలని కోరడం జరిగింది. శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం గారు మాట్లాడుతూ.. ప్రభుత్వ విశ్వవి ద్యాలయ భూములను అమ్మకానికి పెట్టడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకిస్తుందని, ప్రభుత్వ ఆలోచన ను విరమింపజేయడానికి కృషి చేస్తామని, భవిష్యత్తులో విద్యార్థి అవసరాల కోసం విశ్వవిద్యాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా, వారి పరిశోధనలకు ఉపయో గపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరడం జరిగింది. ఈ సమావేశంలో హైదరాబా ద్ కేంద్రవిశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం అధ్యక్షులు ఉమేష్, ఉపాధ్యక్షులు ఆకాష్, నాయకులు పంకజ్,ర మేష్,మోహిత్,సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.



## సాయి సూర్య వైన్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

- కాలనీవాసులకు ఇబ్బంది కలిగించే విధంగా ఏర్పాటు చేసిన వైన్స్ ల చర్యలు తీసుకోవాలి కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**జయభేరి, హయత్ నగర్ :**

వనస్థలిపురం రైతు బజార్ సమీపంలో ఉన్నటువంటి సాయి సూర్య వైన్స్ హయత్ నగర్ డివిజన్లోని కమలా నగర్ కాలనీకి అనుకోని ఉండడంతో కాలనీవాసులకు ఇబ్బందికరంగా మారిందని సమాచారం రావడంతో హయత్ నగర్ డివిజన్ కా ర్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీవాసులతో కలిసి సాయి సూర్య వైన్స్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కమలానగర్ కాలనీకి అనుకొని వైన్స్ షాప్ ఉండడంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, రాత్రివేళలా మహిళలు, చిన్నపిల్లలు ఇళ్లలో నుంచి బయటకు రావ డానికి కూడా భయపడుతున్నారని, కాలనీకి అనుకొని వైన్స్ ఉండడంతో కాలనీ వీధుల్లో ఎక్కడపడితే అక్కడ తాగి మందు సీసాలు, మూత్ర విసర్జన చేస్తున్నారని అంతేకాకుండా తాగి రోజు పెద్ద పెద్ద అరుపులతో గొడవలు జరుగుతున్నాయని, తాగిన మద్యం మత్తులో గుర్తుతెలియని వ్యక్తులు కాలనీవాసుల గేట్లు, డోర్లు కొడు తున్నారని, కావున తక్షణమే కాలనీవాసులకు ఇబ్బందికరంగా ఏర్పాటుచేసిన సాయి సూర్య వైన్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కార్పొరేటర్ ఫోన్ చేసి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ సీనియర్ సిటిజన్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## మా ఊరి రోడ్డును బాగు చేయండి

**జయభేరి, డిండి :**

డిండి మండలం వావిల్ కోల్ (వడ్డెర గూడెం) గ్రామస్తులు మాట్లా డుతూ మా ఊరు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటుంది మా ఊరి మా రోడ్డు సమస్యలు ఎవరు పట్టించుకుంటలేరు మేము మా గుడం గ్రామస్తులందరూ బోనాల పండుగ జరుపుకుంటాము ఈ రోడ్డును చూస్తే మాకు చాలా బాధ కలుగుతుంది తరతరాలుగా ఈ రోడ్డు పరిస్థితి అలాగనే ఉంది ఎదురెదురు రెండు వాహనాలు వస్తే పోలేని పరిస్థితి మొత్తం గుంతల మయం వర్షం వస్తే బురద మయం మా ఊరు ప్రజలందరూ బోనాల పండుగ జరుపుకుంటున్నారు చాలా ఇబ్బంది ఉంది అని గ్రామస్తులు వాపోతున్నారు మాకు రోడ్డు పనులు తొందరగా పరిష్కారం చేయాలని , వడ్డెర గూడెం ప్రజలందరూ ఈ సమస్యను పరిష్కారం చేయాలని అధికారులను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో వావిల్ కోల్ (వడ్డెర గూడెం) BRS పార్టీ అధ్యక్షులు ఓర్సుముత్యాలు, ఓర్సు సర్పంచి వెంకటయ్య, బత్తుల శీను ,బత్తుల వెంకటయ్య ,ఓర్సు వెం కటేశ ,తిరుపతయ్య,జగన్,వెంకటయ్య, లక్ష్మీనారాయణ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమంపై దృష్టి పెట్టండి

- టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు విరాహత్


**జయభేరి, నల్లగొండ జిల్లా :**



తమ సమస్యలకు ప్రస్తుత ప్రభుత్వం పరిష్కా రం చూపుతుందనే ఆశలతో జర్నలిస్టులు వేచి చూస్తున్నారని, ఇందుకుగాను ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమంపై ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవే ర్చాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడు కె.విరాహత్ అలీ సూచించారు. బుధవారం నాడు మునుగోడు నియోజకవర్గంలోని చండూరులో రాజశ్రీ బాంక్వెట్ హాలులో జరిగిన యూనియన్ నల్లగొండ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర విభజనతో తమ జీవితాల్లో వెలుగు ప్రసాదించబడుతుం దని ఆశించిన జర్నలిస్టులకు నిరుత్సాహమే మిగిలిందని, ఉమ్మడి రాష్ట్రంలో అనుభవించిన కష్టాలనే జర్నలిస్టులు నేడు అనుభవిస్తున్నారని విరాహత్ విచారం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల కనీస అవసరాలను కూడా పాలకులు విస్మరిం చడం సహించరానిదన్నారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వ హయాంలో మిగిలిన నిరుత్సాన్ని ప్రస్తుత ప్రభుత్వం తొలగించి యుద్ధ ప్రాతిపది కన సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎన్ని కల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆరోగ్య పథకం, విద్య, ఇంటి స్థలాలు, ఇండ్లు తదితర హామీలను నెరవేర్చాలని విరాహత్ కోరారు. రా ష్ట్రంలో జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డుల ను మే మాసంలో అందించడానికి చర్యలు ప్రా రంభమైనట్లు ఆయన తెలిపారు. జిల్లాల్లో తమ యూనియన్ సభ్యత్వాల సేకరణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని, జూన్ మసాంతరం కల్లా ఆయా జిల్లాల్లో మహాసభలు నిర్వహించనున్నట్లు ఆయన స్పష్టం చేసారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి కె. రాంనారాయణ, నల్లగొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణారెడ్డి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు. ఇదిలాఉండగా రాష్ట్ర రథసార థిగా బాధ్యతలు స్వీకరించాక తొలిసారి నల్ల గొండ జిల్లాను పర్యటించిన విరాహత్ అలీకి, నల్లగొండ, మునుగోడు, మిర్యాలగూడ, దేవర కొండ నియోజకవర్గాల యూనియన్ బాధ్యులు ఘనంగా సత్కరించారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారం వేస్తే కఠిన చర్యలు తప్పవు

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**జయభేరి, హయత్ నగర్ :**

హయత్ నగర్ డివిజన్ లోని కమలా నగర్ లో ఖాళీ ప్రదేశాల్లో పక్కనే ఉన్న టువంటి ఇళ్ల నుంచి చెత్తాచెదారం వెయ్యడం ద్వారా దుర్వాసనతో ఆ పరిసర ప్రాంతాల్లో ఉండే చిన్నపిల్లలు అనారోగ్య బారిన పడుతున్నారని, సమాచారం రావడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గారు కాలనీవాసుల తో మరియు శానిటేషన్ సిబ్బందితో కలిసి ఎవరైతే బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచె దారం వేస్తున్నారో ప్రతి ఇంటికి వెళ్లి మరోసారి బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారం వేస్తే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ముఖ్యంగా ఒకే బిల్డింగ్ లో ఓనర్స్ మరియు రెంటర్స్ ఉంటున్నప్పటికీ కేవలం ఓనర్స్ మాత్రమే చెత్తాచెదా రాన్ని స్వచ్ఛ ఆటో లో వేస్తున్నారని, రెంటర్స్ మాత్రం కాలనీలోని ఖాళీ ప్రదేశాల్లో ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారని దీనికి పూర్తి బాధ్యత ఓనర్లది మాత్రమే అని వారు తెలిపారు. మరోసారి కాలనీవాసుల నుండి శానిటేషన్ పై ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ యొక్క కార్య క్రమంలో కాలనీ సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు TV రావు, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, శానిటేషన్ సూపె ర్వైసోర్ రాజ్ కుమార్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మబిక్షం.. సాంబశివుడి ఆశయాలను కొనసాగిద్దాం

- ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ పిలుపు

**జయభేరి, ఎల్బీనగర్ :**




ధర్మ బిక్షం స్ఫూర్తి సాంబశివుడి పోరాటం అంది పుచ్చుకోని బీసీలు రాజ్యాధికార సాధించాలని బి.ఎన్.రెడ్డి మాజీ కార్పొరేటర్ ముద్దగౌనిల క్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటాయోధులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 14వ వర్ధంతి, కామ్రేడ్ సాంబశివుడు 14వ వర్ధంతి సంద ర్భంగా హస్తినాపురం చౌరస్తాలోని అంబేద్క ర్ విగ్రహం వద్ద బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బి ఎన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మీ ప్ర సన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై బొమ్మగాని ధర్మభిక్షం చిత్రపటానికి, కామ్రేడ్ సాంబశివుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజల కోసం ధర్మభిక్షం నిరంతర పోరాటాలు చేశాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమము, గౌరవం కోసం ధర్మభిక్షం చేసిన సేవలు త్యాగం నేటి తరాలు అందిపుచ్చుకోవాలని ఆమె పిలుపు నిచ్చారు.

జనం కోసం రణం చేసిన యోధుడు ప్రజల కోసం ప్రాణాలు త్యాగం చేసిన మహనీయుడు సాంబశివుడని ఆమె అన్నారు .సమ సమాజ నిర్మాణానికి సాంబశివుడు చేసిన పోరాటం చాలా గొప్పదని ఆమె అన్నారు.ప్రజల కోసం పనిచేస్తున్న నాయకుడు హత్యకు గురికావడం బీసీ వర్గాలకు తీరని లోటుగా మారిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వచ్చే నెల 11న కొత్తపేట బీజెఆర్ భవన్లో జరగనున్న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది.

కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు చామకూర రాజు, కెవి గౌడ్, బోయపల్లి శ్రీరా ములు గౌడ్, బొంగు వెంకటేష్ గౌడ్, మేడిగ శ్రీధర్ దర్జీ, విశ్వనాధుల పుష్పగిరి, సల్వా చారి, నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్, వీరమల్ల లింగయ్య గౌడ్, బోయపల్లి లింగస్వామి, ఘోర శ్యాంసుం దర్ గౌడ్, మారోజు రామన్న చారి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలకు మంత్రి హోదా దక్కకపోతే సహించేదిలేదు



**జయభేరి, దేవరకొండ :**

నియోజకవర్గం సేవాలాల్ బంజారా సంఘం కార్యాలయంలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బంజారా సినీ హీరో కోర్ర చందు నాయక్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీకి గిరిజనులు అందులో బంజారా సామాజిక వర్గం ఎంతో నమ్మకంగా ఓటు వేసి ప్రభుత్వం ఏర్పడడానికి 40 లక్షల మంది ఉన్న లంబాడా ఓటర్లు సహకరించారు అలాంటి బంజారా సామాజిక వర్గానికి సంబంధించిన ఏ ఒక్క ఎమ్మెల్యేలకు మంత్రి పదవి దక్కకపోవడం తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆలోచించాల్సిన విషయం ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచిన ఇప్పటికి గిరిజన మంత్రిని నియమించ లేని అసమర్ధ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ విషయంలో గిరి జనులకు చాలా అన్యాయం జరుగుతుంది. అనాదిగా గిరిజనులకు మోసం చేస్తున్న ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ముందు కాంగ్రెస్ పార్టీని తండాలలో, గిరిజన గూడాలలో తిరగనీయకుండా చేసుకుంటుంది ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి బంజారాలపై ప్రేమ ఉంటే తక్షణమే బంజర సామాజిక వర్గం నుండి ఒక ఎమ్మెల్యేను మంత్రివర్గంలో తీసుకోవాలి వెనుకబడిన గిరిజన ప్రాంతాలలో ఉండే ఎమ్మెల్యేలను మంత్రి హోదా ఉంటే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతున్న విషయం ఎందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసమార్ధం చూపిస్తుంది ఇలాగే వ్యవహరిస్తే మాత్రం ఊరుకునేది లేదు ప్రభు త్వం చేసే ప్రతి కార్యక్రమాన్ని సేవాలాల్ బంజారా సంఘం, అన్ని గిరిజన సంఘాలు అడ్డుకుంటుందని హెచ్చరించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పాండు గౌడ్



**జయభేరి, మార్కుక్, మర్చి 26 :**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో నీల సాయిలు అనారో గ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎంపీపీ పాండుగౌడ్ బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్, కరుణాకర్, మ్యాకల శ్రీనివాస్, బాలస్వామి, తదితరులు ఉన్నారు.

## పాస్టర్ మృతికి సంతాపం తెలిపిన సభ్యులు

**జయభేరి, గజ్వేల్, మర్చి 26 :**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి కి సంతాపంగా గజ్వేల్ పట్టణం లోని క్రైస్తవ భవనం వద్ద లివింగ్ స్టోన్ యూత్ సభ్యులు క్యాండిల్ వెలిగించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో జరిగిన పాస్టర్ ప్రవీణ్ పగడాల ను దుండగులు హత్య చేసి యాక్సిడెంట్ గా చిత్రీకరించడం దురదృష్టకరమని వారు తెలిపారు.

రెండు తెలుగు రాష్ట్రాల్లో హిందూ ముస్లిం క్రైస్తవులు కలిసిమెలిసి ఉండగా ఇలాంటి దాడులు చేయడం బాధాకరమన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యకు సంబంధించిన తగిన ఆధారాలు పోలీసు వ్యవస్థ సేకరించాలని వారి డిమాండ్ చేశారు. రెండు రాష్ట్రాల్లో శాంతిభద్ర తలు దృష్ట్యా పోలీస్ వ్యవస్థ క్రియాశీలకంగా పనిచేస్తుండగా ఇలాంటి దాడులు జరగడం అన్యాయమని తెలిపారు. ఇక మీదట ఇలాంటి దాడులు జరిగితే సహించబోమని క్రైస్తవులు హె చ్చరించారు. ఈ కార్యక్రమంలో లివింగ్ స్టోన్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమమట్టి దందాను ఆపాలి

- ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు పల్లె రమేష్ యాదవ్



**జయభేరి, ములుగు, మర్చి 26 :**

ములుగు మండలంలో అక్రమ మట్టి దండ ఇష్టానుసారంగా జరుగుతుందని బిజెపి నాయకులు ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని కొక్కొండ గ్రామంలో బుధవారం తెల్లవా రుజామున అక్రమంగా మట్టి తరలిస్తున్నారు అని తెలిసి బిజెపి నాయకులు వెళ్లి TS08UD3422, TS07UB5459, TS36T7389 గల టిప్పర్లను అడ్డుకు న్నారు. ఏలాంటి పర్మిషన్లు ఉన్నాయని అడగడంతో వారి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అలవాటుగా సాగుతున్న మట్టి దందాను ఆపాలని ములుగు ఎమ్మా ర్వో ఆరిఫాకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బిజెపి నాయకులు పల్లె రమేష్ యాదవ్, కొక్కొండ బూత్ అధ్యక్షులు మురిడి చరణ్, కార్యదర్శి వల్లకాటి సుధాకర్, మురిడి బాబు, రాజమైన రాజు, మురిడి భాస్కర్, రాజమైన నరేష్ తదితరులు పాల్గొన్నారు.





## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ

■ మద్యపానం ధూమపానం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన

జయభేరి, మర్చి 26:

శామీర్ పేట మండలం లాల్ గడి మలక్ పేట గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో మద్యపానం, ధూమపానం వల్ల కలిగే అనర్థాలపై వివరిస్తూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ బి. శోభారాణి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మద్య పానం, ధూమపానం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, వీటికి బానిసై ఎంతో మంది అర్థంతరంగా వారి జీవితాలు దుర్భరం చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జీనోమ్ వ్యాలీ ఎస్ ఐ ప్రత్యూష్ రెడ్డి, కానిస్టేబుళ్లు లక్ష్మణ్, శ్రీశైలం, నిఖిత, నాయకులు పాండు, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన ఐఎఫ్ టియు నాయకులు

■ పెండింగ్ లో ఉన్న వేతనాలు అందేలా చూడాలని విజ్ఞప్తి



జయభేరి, మర్చి 26:

గత కొన్ని నెలలుగా పెండింగ్ లో ఉన్న పారిశుద్య కార్మికులకు వేతనాలు అందేలా చూడాలని కోరుతూ ఐఎఫ్ టియు ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి సీతక్కను నాయకులు బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు . మున్సిపాలిటీ లో 5 నెలలుగా, గ్రామ పంచాయతీలలో 3 నెలలుగా జీతాలు రావడం లేదని ఈ సందర్భంగా మంత్రి సీతక్క దృష్టికి తీసుకువచ్చారు. దీనికి మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారని, త్వరలోనే పెండింగ్ లో పారిశుద్య కార్మికుల జీతాలు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారని ఐఎఫ్ టియు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐ ఎఫ్ టి యు నాయకులు శ్రీనివాస్, శివ బాబు, అనురాధ, యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీకాంత్, మండల నాయకులు నాగరాజు, వెంకటేష్, బాలయ్య, సారథ, శామీర్ పేట్, కీసర మండలాల పారిశుద్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

■ ధరణి లో పెండింగ్ పనులపై సమీక్ష నిర్వహించిన విజయేందర్




జయభేరి, మర్చి 26:

మూడుచింతలపల్లి తహసీల్దారు కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేశారు. అదేవిధంగా ధరణిలో పెండింగ్ వివరాలపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ధరణిలో ఎన్ని పెండింగ్ ఉన్నాయని తహసిల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కార్యాలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నర్సింహారెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ పై అవగాహన కల్పించాలి




జయభేరి, పరకాల, మార్చి 26:

ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ ప్రవేశపెట్టిన భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గం పరిధిలోని మండల, గ్రామస్థాయి వరకు జై బాపూ !జై భీమ్! జై సంవిధాన్ అభియాన్! అనే కార్యక్రమాన్ని ప్రతి గడపగడపకు తీసుకెళ్లి, ప్రజలకు వివరించి ప్రజల్లో చైతన్యం వచ్చేలా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని కోరుతూ గౌరవ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారంగా బుధవారం పరకాల నియోజకవర్గం లోని పరకాల పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, పరకాల పట్టణ కాంగ్రెస్ నాయకులు ఏకు రవికుమార్, ఎండి షఫీ, గోట్టే రమేష్, గోవింద సురేష్, బొచ్చు జెమిని, దొమ్మటి బాబురావు, దుప్పటి సాంబశివుడు, మడికొండ సంపత్, పశుల అన్నస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్.. హరీష్ రావులను విమర్శించే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదు

■ మీ పాలనలో జరిగిన అభివృద్ధి, కెసిఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధం

■ గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్.



జయభేరి, గజ్వేల్, మర్చి 26 :

గత కాంగ్రెస్ పాలనలో మొదలుకొని ఈ 15 నెలల కాలంలో గజ్వేల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, కెసిఆర్ పదేళ్ళ కాలంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉన్నామని దమ్ముంటే కాంగ్రెస్ నాయకులు చర్చకు రావాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ సవాల్ విసిరారు. దశాబ్దాల కాలం పాటు గజ్వేల్ ను పాలించిన కాంగ్రెస్ పార్టీ ఈ నియోజకవర్గ అభివృద్ధికి చేసింది శూన్యం అని అన్నారు.

కెసిఆర్ పదేళ్ళ పాలనలో వేలాది కోట్ల రూపాయలు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు కావాల్సిన బతుకు దెరువు మార్గాల్ని కూడా కెసిఆర్ కల్పించారన్నారు. ఒకనాడు కరువుకు అలవాలమైన గజ్వేల్ నేడు అన్నపూర్ణగా మారిందంటే దానికి కారణం కెసిఆర్ దూర దృష్టి మాత్రమే అని అన్నారు. కెసిఆర్ పాలనలో మొదటి 5సంవత్సరాల అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కూడా సాక్షే అని గతంలో అనేక సందర్భాల్లో కెసిఆర్ అభివృద్ధిని పొగిడిన సందర్భాలను నర్సారెడ్డి మరిచిపోయి మాట్లాడడం సరైంది కాదన్నారు.నర్సారెడ్డి mla గా ఉండి గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రులుగా ఉండికూడా చేయలేని అనేక సమస్యలకు కెసిఆర్ పరిష్కారం చూపారని, అవి ప్రజల అనుభవంలో ఉన్నాయని అన్నారు.

పదే పదే మిగిలిపోయిన పనుల గురించి కెసిఆర్ మీద హరీష్ రావు మీద మాట్లాడుతున్న మీరు ఈ పదిహేను నెలల కాలంలో వాటిని ప్రారంభించేందుకు ఎందుకు కృషి చేయడం లేదో చెప్పాలని అన్నారు. కేవలం ప్రజల్లో క్రెడిట్ గేమ్ కోసం కెసిఆర్ గారిని విమర్శిస్తే సరిపోదని, కెసిఆర్ చేసిన దాంట్లో కనీసం పదోవంతు పనులను సాధించడానికి పనిచేయాలని హితవు పలికారు.మీ పార్టీలోని గ్రూపుల కొట్లాటలో ఆధిపత్యం ప్రదర్శించేందుకు పోటీపడుతున్న మీరు అభివృద్ధి పనుల సాధనలో పోటీ పడితే ప్రజలు హర్షిస్తారని అన్నారు.బస్టాండ్, డబుల్ బెడ్రూం, నిర్వాసితుల సమస్యల మీద పదే పదే మాట్లాడే మీరు ఆ సమస్యల పరిష్కారానికి మీరు చేసిన ప్రయత్నం ఏముందని ప్రశ్నించారు.కెసిఆర్ గారి మీద రాజకీయ విమర్శ కోసం పాదయాత్ర నిర్వహించిన మీరు నడిచిన కిలోమీటర్ దూరానికి ఒక కోటి రూపాయల నిధులు తీసుకొచ్చినా ప్రజలు సంతోషించేవారని కానీ ఈ ప్రభుత్వంలో కెసిఆర్ మంజూరి చేసిన పనులనే రద్దు చేశారని దానిపై కాంగ్రెస్ నాయకులు మాట్లాడితే బాగుండేదాని అన్నారు.

గత పదకొండు సంవత్సరాల నుండి హరీష్ రావు గారు అధికారంలో ఉన్నా లేకున్నా ఈ నియోజకవర్గ ప్రజలకు అలు పెరగకుండా సేవ చేస్తున్నారని, కరోనా కష్టకాలంలో కూడా గజ్వెల్కు వచ్చి ప్రజలకు ధైర్యం చెప్పి అండగా ఉన్నది హరీష్ రావు గారనే విషయం గజ్వేల్ ప్రజలందరికి తెలుసన్నారు. తెలంగాణ పోరాటంలోనైనా అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసం పనిచేసే నాయకుడు హరీష్ రావు గారేనని అయనను విమర్శించడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కెసిఆర్, హరీష్ రావు గారి మీద పొద్దుపోవడం మాని ప్రజల కోసం పని చేస్తే బాగుంటుందని లేనిపక్షంలో ప్రజా క్షేత్రంలో మీకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కొమురయ్య, వైస్ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, నాయకులు భాస్కర్, రామస్వామి యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ, ప్రింటర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

■ నూతన అధ్యక్షులుగా హనుమాన్ దాస్




జయభేరి, గజ్వేల్, మర్చి 26 :

సిద్దిపేట జిల్లా గజ్వేల్ టీఎన్జీవో కార్యాలయంలో బుధవారం గజ్వేల్ నియోజకవర్గం ఫ్లెక్సీ, ప్రింటర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు కమిటీ అధ్యక్షుడిగా హనుమాన్ దాస్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకొని అధ్యక్షుడిగా నాకు అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ సభ్యులకు అందరికీ అండగా ఉంటూ మన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అండగా ఉండడానికి కృషి చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అనిల్, ఉపాధ్యక్షులు ఎండి పాషా, శేఖర్, కోశాధికారి శ్రీకాంత్, సహాయ కార్యదర్శి రామకృష్ణ, వెంకట్ గౌడ్, ప్రచార కార్యదర్శి నవీన్, హరి గౌడ్, సలహాదారులు నారాయణ, సోషల్ మీడియా కరుణాకర్, కార్యదర్శులు నరేష్ నర్సింలు వెంకటేష్ కరుణాకర్ సునీల్ బాలగోని రేఖ గౌడ్, గజ్వేల్ మండలం ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మద్దూరు

జయభేరి, గజ్వేల్, మర్చి 26 :



జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఆత్మ చైర్మన్ ఆదేశాల మేరకు గజ్వేల్ నూతన బ్లాక్ స్థాయి సలహా కమిటీ చైర్మన్ గా మద్దూరి మల్లారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు గజ్వేల్ ఐఓసి ఆత్మ కమిటీ కార్యాలయంలో చైర్మన్ గా మల్లారెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అలాగే ఆత్మ కమిటీ సభ్యులుగా శాంతం స్వామి, బూర్గుపల్లి యాదగిరి, సింగి రెడ్డి ప్రణయ, జగ్గరి లత, మద్దూరి బాల్ రెడ్డి, రామ చంద్రరెడ్డి, పాశం సుదర్శన్ రెడ్డి, డాకిరెడ్డి బుచ్చి రెడ్డి, పుల్ల మంజుల, కొత్తపేట రాజమని, మన్నె కృపాకరం, సయ్యద్ బాబ, నాయిని భవాని, మామిడి కృష్ణ, గుర్రం జయలక్ష్మి, పోల దుర్గయ్య, మన్నెగళ్ళ నాగరాజు, మన్నిమైన భూపతి రావు, దుర్గం జానీ గౌడ్,మాదాసు లక్ష్మీ, ఆకారం సరోజ, దుంపలపల్లి శ్రవణ్, పబ్బోజ వీరభద్రం, బిందె రాజలింగం గౌడ్ లు నియ మితులయ్యారు.ఈ కార్యక్రమం గజ్వేల్ సహ వ్యవసాయ సంచాలకులు బాబు నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. కాగా మండల వ్యవసాయ అధికారి నాగరాజు, పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా వృద్ధుల ఆశ్రమంలో భోజనాలు ఏర్పాటు

జయభేరి, దేవరకొండ :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ సభ్యురాలు శ్రీమతి దేవతల ప్రేమలీల తన భర్త కీర్తిశేషులు దేవతల శాంసన్ రిటైర్డ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పుట్టినరోజు సందర్భంగా స్థానిక మహాలక్ష్మి మహిళా వృద్ధుల ఆశ్రమం దేవరకొండ యందు మాతలకు మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేసినారు.

ఈ సందర్భంగా ప్రేమలీల మాట్లాడుతూ ఆశ్రమంలో భోజనాలు మాతలకు అందజేసే అవకాశం కల్పించిన అధ్యక్షురాలు మాదిరెడ్డి సంధ్యరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపినారు.

పెన్షనర్స్ సంఘం కార్యదర్శి అంకం చంద్రమౌళి మాట్లాడుతూ వృద్ధ మాతలకు సహాయం చేసేవకాశం మా సంఘం సభ్యులకు కల్పించిన నిర్వాహకులకు మాతలకు ధన్యవాదములు తెలియజేసినారు, త్వరలో వృద్ధ పురుషులకు కూడ ఆశ్రమం ఏర్పాటును స్వాగతిస్తున్నాము. మీసేవలు వెలకట్టలేనివి అన్నారు.

ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కుమారుడు శోభన్, కోడలు శోబితా, మనమడు స్వామీదాసు, మనరాలు పర్ణిక మిత్రులు అలంపల్లి శ్రీనివాస్, అప్పం వీరయ్య, లక్ష్మయ్య కేర్ టేకర్ పగిడిమర్రి జానకి వృద్ధామాతలు తదితరులు పాల్గొన్నారు.



## అవినీతిని సహించేది లేదు

■ దాసరి పనిందర్, జిల్లా రిజిస్ట్రార్.

జయభేరి, వరంగల్:

సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో ఎలాంటి అవినీతిని సహించేది లేదని ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ జిల్లా రిజిస్టర్ దాసరి ఫణిందర్ అన్నారు. బుధవారం ఆయన ప్రజా క్రాంతి పత్రికతో మాట్లాడారు ఉమ్మడి జిల్లాలో ఉండబడిన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలను అవినీతికి దూరంగా ఉంచడం కోసం స్టాంప్సు రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు ఎక్కువగా ప్రయత్నిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆ క్రమంలో జిల్లాలో ఉండబడిన అన్ని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలను తనిఖీలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పనిచేస్తున్న సబ్ రిజిస్టర్లు ఇతర సిబ్బంది ఎలాంటి అవినీతికి పాల్పడిన కఠినమైన శిక్షలు ఉంటాయి అన్నారు. రిజిస్ట్రేషన్ చేసే సమయాలలో సబ్ రిజిస్టర్లు నిజాయితీగా ఉండిన వాటిని చేయాలని ఆయన తెలిపారు మధ్యతళారులు కొంతమంది పనిగట్టుకుని అధికారులను తప్పుదారి పట్టిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆ క్రమంలో అక్కడ పనిచేస్తున్న సబ్ రిజిస్టర్లు వారి వలలో పడవద్దని పేర్కొన్నారు. ఇటీవల కొంతకాలంగా సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పనిచేస్తున్న సబ్ రిజిస్టర్లు కిందిస్థాయి సిబ్బంది అక్రమార్కుల వలన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జైలు పాలు అవుతున్నారని జిల్లా రిజిస్టర్ తెలిపారు. స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ ఉన్నతాధికారులు చెప్పిన విధంగా కింది స్థాయిలో పనిచేస్తున్న సబ్ రిజిస్టర్లు ఆ సూచనలు పాటిస్తూ పనిచేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. మధ్యదళారుల మాటలు నమ్మి సబ్ రిజిస్టార్ చెప్పి తప్పుడు దృవపత్రాలు సమర్పించి రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. అలాంటివారిని కార్యాలయం సమీపంలోనికి రావనివద్దని ఆయన సబ్ రిజిస్టార్లను కోరారు. కార్యాలయంలో ఎలాంటి పైరవీలు లేకుండా పారదర్శకంగా ఉండటం కోసం తాను ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. అవినీతికి పాల్పడిన అధికారులను కాపాడే ప్రయత్నాలు ఎవరు చేయరని ఆయన అన్నారు అవినీతికి పాల్పడితే ఉద్యోగ భద్రతకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. అదే విధంగా అవినీతి కార్యక్రమాలలో పాల్గొన్న అధికారులను జైలు పాలై వారి కుటుంబం అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని హితవు పలికారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలు అవినీతి రైతంగా ఉన్నప్పుడు ప్రజలకు మేలు చేసిన వారు అవుతాం అని ఆయన అన్నారు ప్రజల కోసం పనిచేసినప్పుడు ఉన్నతమైన ప్రమాణాలు కలిగిన అధికారులుగా ప్రజల మనసుల్లో చిరకాలం ఉండే అవకాశం ఉందని ఆయన తెలిపారు. తాను పనిచేసిన కాలంలో ఎక్కడ ఎలాంటి అవినీతికి పాల్పడలేదన్నారు గతంలో తాను అదిలాబాద్ జిల్లా రిజిస్టర్ గా కరీంనగర్ ఆడిట్ రిజిస్టర్ గా వరంగల్ ఉమ్మడి జిల్లా ఆడిట్ రిజిస్టర్ గా పనిచేసే ప్రస్తుతం వరంగల్ జిల్లా రిజిస్టర్ గా తను విధులను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఓయూలో జరుగుతున్న సదస్సు కు హాజరైన గవర్నర్

జయభేరి, హైదరాబాద్:

ఓయూ లోని ఫిజిక్స్ విభాగంలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సును గవర్నర్ ప్రారంభించడానికి రాగా ఉస్మానియా యూనివర్సిటీలోని విద్యార్థి నాయకులు ఆయనను కలిసి వినతిపత్రం అందజేయడానికి ప్రయత్నించారు. అందులో భాగంగా ఫిజిక్స్ కళాశాల ముందు పూర్వ విద్యార్థి సత్య ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు వినతి పత్రం తీసుకొని గవర్నర్ ను కలిసి ప్రయత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఓయూ వి.సి ప్రొఫెసర్ కుమార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఓయు లో ప్రజాస్వామిక సర్కులర్ తీసుకొచ్చి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

# తెరపైకి మరో భార్య బాధితుడు

**జయభేరి, బెంగళూరు, మార్చి 26:**



చెన్నై టెక్ బిలియనీర్ ఇంటి వ్యవహారం రచ్చకెక్కింది. లక్ష కోట్ల కంపెనీలకు అధిపతి అయిన ప్రసన్న శంకర్ భార్య బాధితుడు అయ్యాడు. ఆయన వ్యక్తిగత జీవితం హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ హెచ్‌ఆర్ టెక్ స్టార్టప్ 'రిప్లింగ్' సహ వ్యవస్థాపకుడు, అనేక స్టార్టప్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన ప్రసన్న శంకర్ నారాయణ ప్రస్తుతం తన భార్య దివ్య శశిధర్ తో విడాకుల వివాదంలో చిక్కుకున్నారు. పోలీసులు అరెస్ట్ చేస్తారేమోనని భయపడి ప్రస్తుతం తాను పరారీలో ఉన్నానని ప్రసన్న శంకర్ నారాయణ స్వయంగా సోషల్ మీడియాలో పోస్టు చేశారు.. దీంతో ఇది దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. దీంతో పోలీసులు ఈ విషయంపై స్పందించారు.. తాము అరెస్టు చేయమని చెప్పడంతో ఈ వివాదానికి కాస్త బ్రేక్ పడినట్లయింది.. ఈ క్రమంలో ప్రసన్న శంకర్ పోలీసులపై కూడా పలు ఆరోపణలుచేశారు.హెచ్‌ఆర్ టెక్ స్టార్టప్ 'రిప్లింగ్' సహ వ్యవస్థాపకుడు, అనేక స్టార్టప్ కంపెనీల్లో పెట్టుబడిదారుడిగా ప్రసన్న శంకర్ నారాయణ వ్యవహరిస్తున్నారు. ప్రసన్న శంకర్ నారాయణ, దివ్య దంపతులు.. వారికి తొమ్మిదేళ్ల కుమారుడు ఉన్నాడు. కొంతకాలంగా వీరిద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో అమెరికా కోర్టులో విడాకుల పిటిషన్ దాఖలైంది. దివ్య, అమె కుమారుడు అమెరికా పౌరులు. ఈ నేపథ్యంలో, భరణంగా నెలకు తొమ్మిది కోట్ల రూపాయలు చెల్లించాలని దివ్య డిమాండ్ చేయగా, దీనిపై చర్చలు జరుగుతున్నాయి. టెక్ వ్యవస్థాపకుడు ప్రసన్న శంకర్ సోషల్ మీడియాలో సంచలన ఆరోపణలు చేశారు. తన నుండి విడిపోయిన భార్య, చెన్నై పోలీసులు తనను వేధిస్తున్నారని ఆరోపించారు. తిరుచ్చిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి పట్టభద్రుడయిన శంకర్, సింగపూర్‌కు చెందిన క్రిప్టో సోషల్ నెట్‌వర్క్ వ్యవస్థాపకుడు. తన భార్యకు వివాహేతర సంబంధం ఉందని తెలుసుకున్న తర్వాత తనకు కష్టాలు ఎదురయ్యాయని ఆరోపించాడు. తన భార్య ద్రోహానికి ఆధారాలు దొరికిన తర్వాత, ఆమె విడాకుల కోసం భారీగా పరిహారాన్ని కోరిందని శంకర్ పేర్కొన్నాడు. చర్చలు నిలిచిపోయినప్పుడు, ఆమె తనపై గృహ హింస ఆరోపణలు చేస్తూ తప్పుడు పోలీసు ఫిర్యాదు దాఖలు చేసిందని ఆరోపించాడు. భారతదేశంలో కాకుండా అమెరికాలో విడాకుల కోసం దాఖలు చేయడం ద్వారా ఆమె ప్రయోజనం పొందడానికి ప్రయత్నించిందని, ఎందుకంటే భారతదేశంలో తాను విడాకులకు దరఖాస్తు చేసుకున్నానని కూడా అతను చెప్పాడు. ప్రసన్న శంకర్ నారాయణ, దివ్య దంపతులు. వారికి తొమ్మిదేళ్ల కుమారుడు ఉన్నాడు. కొంతకాలంగా వీరిద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో అమెరికా కోర్టులో విడాకుల పిటిషన్ దాఖలైంది. దివ్య, ఆమె కుమారుడు అమెరికా పౌరులు. ఒప్పందంలోని నిబంధనల ప్రకారం, అతను తన భార్యకు సుమారు రూ.9 కోట్ల రూపాయలు, అలాగే నెలకు రూ.4.3 లక్షలు చెల్లించాల్సి ఉంది, అదే సమయంలో వారి కొడుకు ఇద్దరి కస్టడీలో ఉండాలి. తన భార్య దివ్యకు వివాహేతర సంబంధం ఉందని, ఈ విషయమై గొడవలు జరిగాయని అంటున్నాడు ప్రసన్న. తన కుమారుడిని కిడ్నాప్ చేసినట్టు దివ్య ఫిర్యాదు చేసిందని, అంతర్జాతీయ పిల్లల అక్రమ రవాణాకు సంబంధించిన సెక్షన్లతో కేసు నమోదైందని తెలిపాడు. అమెరికా పోలీసులు, కోర్టు ఈ ఆరోపణలను విచారించి, అవి నిరాధారమైనవని తేల్చి తనకు అనుకూలంగా తీర్పునిచ్చాయన్నాడు. ఆ తర్వాత కూడా నేను దాడి చేసి అత్యాచారం చేసినట్టు, నగ్న వీడియోలు సర్క్యులేట్ చేస్తున్నట్టు దివ్య తనపై సింగపూర్ లో ఫిర్యాదు చేయగా, సింగపూర్ పోలీసులు తనకు క్లీన్ చిట్ ఇచ్చారని తెలిపాడు.అమెరికా కోర్టు ప్రసన్నకు ప్రతి వారాంతంలో కుమారుడితో గడిపేందుకు అనుమతినిచ్చింది.

వారం క్రితం దివ్య తన కుమారుడితో అమెరికా నుంచి చెన్నైకి వచ్చింది. అమెరికా కోర్టు ఆదేశాల మేరకు, ప్రసన్న తన స్నేహితుడు గోకుల్ ద్వారా కుమారుడిని వీకెండ్ లో తీసుకువెళ్ళాడు. అయితే, దివ్య తన కుమారుడిని ప్రసన్న కిడ్నాప్ చేశాడని చెన్నై పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే కుమారుడు తనతో సంతోషంగా ఆడుకుంటున్నాడని ప్రసన్న సోషల్ మీడియాలో పోస్టులు పెట్టాడు. దివ్య ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయని పోలీసులు, డబ్బుల కోసం డిమాండ్ చేశారని ప్రసన్న ఆరోపించారు. కొడుకును కిడ్నాప్ చేసినట్టు తన భార్య దివ్య ఫిర్యాదు చేయడంతో, ప్రస్తుతం తాను చెన్నై పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతున్నానని. పోలీసులు ట్రాక్ చేస్తున్నారని ప్రసన్న శంకర్ వాపోయాడు. ప్రసన్న శంకర్ ఒక కామ పిశాచి అని దివ్య సంచలన ఆరోపణలు చేశారు. రహస్యంగా మహిళల వీడియోలు రికార్డు చేసేవాడని తెలిపారు. ఈ కారణంగానే అతడు సింగపూర్ లో అరెస్టయ్యాడని, ఆ తర్వాత విడుదలయ్యాడని చెబుతున్నారు. ఏది ఏమైనా వీరి వ్యవహారం ప్రస్తుతం రచ్చకెక్కింది.

విడాకులకు దారి తీసిన పరిస్థితులను తన ఎక్స్ వేదికగా వెల్లడించాడు ప్రసన్న శంకర్ నారాయణ... తన భార్య దివ్యకు వివాహేతర సంబంధం ఉందని.. దీనిపై గొడవలు జరిగాయని తెలిపాడు.. తన భార్య తనపై అత్యాచారం, గృహ హింస, అపహరణ ఆరోపణలు చేసిందని.. పోలీసులలోని తన సంబంధాలను ఉపయోగించుకుని నిరాధారమైన ఆరోపణలతో తనను హింసించిందని ప్రసన్న శంకర్ ఆరోపించారు.అయితే భర్త ప్రసన్న శంకర్ నారాయణపై భార్య దివ్య సంచలన ఆరోపణలు చేశారు. ప్రసన్న శంకర్ నారాయణ ఒక కామపిశాచి అని, రహస్యంగా మహిళల వీడియోలు రికార్డు చేసేవాడని ఆరోపించారు. ప్రసన్న శంకర్ నారాయణ, దివ్య దంపతుల విడాకుల వ్యవహారం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.



# కాంగ్రెస్ వైపే.. కేసీఆర్...?

**జయభేరి, హైదరాబాద్, మార్చి 26:**

కేసీఆర్ ఎప్పుడూ లేనిది ఇటీవల చంద్రబాబు గురించి ఎక్కువగా మాట్లాడుతున్నారు. ఆయన ఎన్డీఏ కూటమిగా తెలంగాణలో అడుగుపెడుతున్నారని కూడా ఆరోపిస్తున్నారు. తాను ఒంటరిగానే పోటీ చేస్తానని.. అధికారంలోకి వస్తానని చెబుతున్నారు. అసలు చంద్రబాబు పొత్తులతో పోల్చుకోవాల్సిన అవసరం కేసీఆర్ కు లేదు. కానీ రాజకీయ నాయకుల మాటలకు అర్థాలే వేరు అన్నట్లుగా ఆలోచిస్తే.. కేసీఆర్ మాటల్లో లోతైన అర్థం ఉంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని చెన్నైలో నిర్వహించిన సమావేశం తెలంగాణ రాజకీయాల్లో మార్పులు తీసుకువచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఇండియా కూటమిలో కీలకమైన పార్టీ డీఎంకే. ఆ పార్టీ ఓ విధానం తీసుకుని సమావేశం ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ కూటమిలోని పార్టీ కాబట్టి కాంగ్రెస్ సీఎం హాజరయ్యారు. కేటీఆర్ కూడా డీఎంకే నేతలు వచ్చి పిలిచినప్పుడే వస్తానని చెప్పారు. ఆ ప్రకారం హాజరయ్యారు. ఈ సమావేశం ఎజెండా బీజేపీని టార్గెట్ చేయడం . అదే జరిగింది బీజేపీ దక్షిణాదికి అన్యాయంచేస్తోందని అందరూ వాదించారు. ఈ వాయిస్ వినిపించిన వారిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కూడా ఉన్నాయిచెన్నై సమావేశం తర్వాత తెలంగాణ సమీకరణాలు మారిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. జాతీయ స్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా పోరాడే వారిలో రేవంత్, కేటీఆర్ ఉంటారు. అదే ఫార్ములా తెలంగాణకు అన్వయించేందుకు ఓ అవకాశం ఏర్పడినట్లే. ఇప్పటికిప్పుడు కాకపోయినా భవిష్యత్ రాజకీయాలకు ఇదో పునాది అవుతుందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నారు. బీజేపీతో పొత్తు కోసం గతంలో బీఆర్ఎస్ ప్రయత్నించిందని స్వయంగా మోదీ చెప్పారు. తాను అవసరం లేదని చెప్పానన్నారు. భవిష్యత్ లోనూ బీఆర్ఎస్ తో పొత్తులు ఉండబోవని చెప్పారు. ఏపీ తరహాలో తెలంగాణలో కూడా ఎన్డీఏ ఉంటుందన్న ప్రచారం ఇటీవలి కాలంలో ఊపందుకుంది. టీడీపీ, బీజేపీ తెలంగాణలో కలుస్తాయని అంటున్నారు. దక్షిణ తెలంగాణలో పట్టు సాధించాలంటే.. టీడీపీ, జనసేనతో కలవడం మంచిదని బీజేపీ హైకమాండ్ అనుకుంటోందని చెబుతున్నారు. దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ బలంగా ఉంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఒంటరిగా పోటీ చేస్తే అటు ఉత్తర తెలంగాణలో.. ఇటు దక్షిణ తెలంగాణలోనూ పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే వస్తాయన్న ఆందోళన ఉంది. బీజేపీ కలుపుకునే అవకాశం లేదు కాబట్టి మెల్లగా కాంగ్రెస్ వైపు వెళ్లే ప్రయత్నంలో ఓ అడుగు చెన్నైలో పడిందన్న అభిప్రాయం వినిపిస్తోంది ముందు ముందు జరగబోయే పరిణామాలు తదుపరి రాజకీయ దశా, దిశను మార్చే అవకాశం ఉంది

# టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం..?

- జోరుగా అక్రమ నిర్మాణాలు..!
- ఈ అక్రమ నిర్మాణాల పై నోటీసులు జారీ
- కాప్రా సర్కిల్లో చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు..!?
- పట్టించుకోకుండా ధిక్కరించి అక్రమ నిర్మాణాలు
- చర్యలు తీసుకుంటారా.. లేదా? ప్రశ్నిస్తున్న స్థానిక ప్రజాసంఘాలు

**జయభేరి, కాప్రా, :**







కాప్రా సర్కిల్లో అనుమతులు లేకున్నా.. తమకు నచ్చినట్టుగా యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేసుకుంటున్నరు. ఈ అక్రమ నిర్మాణాల పై నోటీసులు జారీ చేసారు... కానీ అవేవీ పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టడం టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం..?

ఇక వివరాల్లోకి వెళితే కాప్రా సర్కిల్ పరిధి లో మెయిన్ రోడ్ కు కూతపెట్టు దూరంలో లక్ష్మీపురం కాలనీ, అన్నపూర్ణ కాలనీ, డా. ఏఎస్ రావు నగర్, మౌలాలిలో అక్రమ నిర్మాణం, ఎపి ఎచ్ బి కాలనీ లక్ష్మి నగర్, మౌలాలి అక్రమ నిర్మాణంలో ఎలాంటి అనుమతులు లేవు. అయినా సరే అక్రమ కట్టడాలు కొనసాగుతున్నాయి. గతంలో కూడా కమర్షియల్ షట్టర్లు నిర్మాణం జరగకూడదని అధికారులు నోటీసులు జారీచేసిన చెంప పెట్టుగా అక్రమ నిర్మాణం కొనసాగుతూనే ఉంది.

ఇక ఈ అక్రమ నిర్మాణదారుడికి ఎలాంటి భయం లేకుండా నేను ఇంతే అనే రీతిలో అక్రమ నిర్మాణం కొనసాగిస్తూనే ఉన్నాడు. అంటే అధికారులకు అడిగింది ఇచ్చుకున్న, ఇక నాకేంటి భయం..? యధేచ్చగా అక్రమ నిర్మాణాలు చేసుకోవచ్చు! అనే రీతిలో తన పని తాను చేసుకుంటూ అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్నడు.. ఈ అక్రమ నిర్మాణ యజమాని.. దీనిపై ఇప్పటికే నోటీసులు జారీ చేసిన దానికి దిక్కులేదు.. ఇక ఏం నోటీసులు జారీ చేస్తారు అంటూ స్థానికులు జిహెచ్ఎంసి అధికారులపై టౌన్ ప్లానింగ్ అధికారిపై అవినీతి ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోకపోతే పై అధికారులకు తెలియజేయాల్సి ఉంటుందని స్థానికులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# బొలివియాలోనూ... నిత్యానందుడి ఆరాచకాలు

**జయభేరి, హైదరాబాద్, మార్చి 26:**



కైలాస దేశాన్ని సృష్టించడం ద్వారా ప్రపంచం మొత్తాన్ని ఆశ్చర్యపరిచిన స్వయం ప్రకటిత సన్యాసి నిత్యానంద మరోసారి వార్తల్లో నిలిచారు. నిత్యానంద ఇప్పుడు కైలాస సరిహద్దులను విస్తరించాలనుకుంటున్నాడని చెబుతున్నారు. ఇందుకోసం దక్షిణ అమెరికాలోని బొలీవియాపై దాడి చేశారు. నిత్యానంద తన శిష్యులతో కలిసి అక్కడ 4.8 లక్షల హెక్టార్ల భూమిని ఆక్రమించారు. ఈ సమాచారం అందిన వెంటనే, భారతదేశం నుండి బొలీవియా వరకు ప్రభుత్వాలు కార్యాచరణలోకి దిగాయి.నిత్యానంద తోపాటు అతని శిష్యులు మొదట బొలీవియాలోని గిరిజనుల భూమిని మోసపూరితంగా కొనుగోలు చేశారు. భూమిని కొనుగోలు చేసిన తర్వాత, నిత్యానంద దానిని కైలాస విస్తరణగా ప్రకటించడానికి ప్రయత్నించాడు. కానీ అంతకు ముందే భూమి కొనుగోలు వార్త మీడియాకు లీక్ అయింది. నిత్యానంద, ఆయన శిష్యులు కలిసి బొలీవియాలోని 4 లక్షల 80 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని తమ పేర్లపైకి మార్చుకున్నారని ఆరోపించారు. ఈ భూమిని 1000 సంవత్సరాలకు లీజుకు తీసుకున్నట్లు పత్రాలు సృష్టించుకున్నారు. భూమికి లీజు మొత్తం సంవత్సరానికి రూ. 8.96 లక్షలు, నెలవారీ మొత్తం రూ. 74,667, రోజువారీ మొత్తం రూ. 2,455 గా ప్రతిపాదించారు.ఈ మేరకు బొలీవియా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేస్తూ, బొలీవియా "యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కౌలాస" అని పిలువబడే దేశంతో దౌత్య సంబంధాలను కొనసాగించడం లేదని, ఎందుకంటే అంతర్జాతీయ సమాజంలో మరే ఇతర దేశం కూడా వారిని ఒక దేశంగా గుర్తించలేదని పేర్కొంది. అంతర్జాతీయ కథనాల ప్రకారం, కైలాస ప్రతినిధులు భూమిని స్వాధీనం చేసుకోవడానికి బొలీవియాలో చాలా నెలలుగా ఉన్నారు. ఆ భూమిని స్వాధీనం చేసుకోవడానికి స్థానిక నాయకుల సహాయం తీసుకున్నారు. ఒప్పందం ఖరారైన తర్వాత, నిత్యానంద బృందం ప్రజల నుండి ఒప్పందంపై సంతకం చేయించుకుంది.అయితే, ఈ వార్త వెంటనే స్థానిక మీడియాకు లీక్ అయింది.



## నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**జయభేరి, హసన్ పర్తి మార్చి 26:**

బుధవారం హసన్ పర్తి మండలం బైరాన్ పల్లి గ్రామ వాస్తవ్యులు బిఆర్ఎస్ పార్టీ హసన్ పర్తి మండల అధ్యక్షులు బండి రజని కుమార్ తల్లి గారైన బండి సారమ్మ అనారోగ్య కారణాల వల్ల మరణించగా సారమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి బండి రజని కుమార్ ని కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియచేయడం జరిగింది. కార్యక్రమంలో సంగాల విక్టరీబాబు, ఆకుల కుమార్, పెద్దమ్మ నర్సింహా పప్పుల రమేష్, గుంజె సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ ను పరామర్శించిన సోదా రామకృష్ణ



**జయభేరి, పరకాల, మార్చి 26:**

బుధవారం పరకాల మున్సిపల్ 2వ వార్డు మాజీ కౌన్సిలర్ ఒంటేరు సారయ్య మూడు రోజుల క్రితం టూ వీలర్ (బైకు) పై నుండి స్కిడ్ అయి కింద పడిపోగా కాలుకు గాయాలు కాగా వారిని పరామర్శించి ఓదార్చిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ పోరండ్ల సంతోష్, నల్లెల్ల అనిల్ కుమార్, పసుల రమేష్, బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు, తదితరులు పాల్గొన్నారు.


## నవోదయ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చాటిన నెంటూర్ విద్యార్థులు



**జయభేరి, వర్గల్, మర్చి 26 :**

వర్గల్ మండలం నెంటూరు విద్యార్థులు చక్కటి ప్రతిభ చాటి జవహర్ నవోదయ విద్యాలయ అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. గ్రామానికి చెందిన యెలగందుల శ్రీనిత, ర్యాకల స్నికిత స్థానిక విశ్వశాంతి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ వారు నవోదయ విద్యాలయ ఆరవ తరగతి ప్రవేశానికి అర్హత పరీక్ష వ్రాశారు. కాగా జవహర్ నవోదయ విద్యాలయ సమితి (ఢిల్లీ) పరీక్ష ఫలితాలు ప్రకటించగా, అందులో యెలగందుల శ్రీనిత, ర్యాకల స్నికిత ఉత్తీర్ణత సాధించి సీట్లు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ దేవి దయాకర్, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఆలాగే ఉపాధ్యాయ బృందానికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలి



**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణలో లంబాడీ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని కోరుతూ కాంగ్రెస్‌కు చెందిన లంబాడీ ఎమ్మెల్యేలు పార్టీ అధిష్టానానికి లేఖ రాశారు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షీ నటరాజన్‌లకు లేఖ పంపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. లేఖలో రాష్ట్రంలో 32 లక్షల లంబాడీ జనాభా ఉన్నప్పటికీ, మంత్రివర్గంలో వారికి ప్రాతినిధ్యం దక్కలేదని ఎమ్మెల్యేలు ప్రస్తావించారు. తెలంగాణ ఎన్నికల్లో లంబాడీ వర్గం కాంగ్రెస్‌కు విశేష మద్దతు ఇచ్చిందని, ప్రభుత్వం ఏర్పడటంలో కీలక భూమిక పోషించిందని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో త్వరలో చేపట్టనున్న మంత్రివర్గ విస్తరణలో లంబాడీ ఎమ్మెల్యేలకు స్థానం కల్పించాలని కోరారు. లంబాడీ సమాజాన్ని ప్రతినిధిత్వం చేసే నాయకులకు తగిన గుర్తింపు ఇవ్వాలని వారు కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు.



# మంగళవారం సీక్వెల్‌లో శ్రీలీల..?

ఏండేండ్ల కిందట ఆర్ఎక్స్ 100 సినిమాతో సెన్సేషనల్ ఎంట్రీ ఇచ్చిన దర్శకుడు అజయ్ భూపతి. అంచనాలు లేకుండా వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ దగ్గర సంచలన విజయం సాధించడమే కాకుండా తొలి సినిమాతోనే నటుడు కార్తికేయని స్టార్ హీరోని చేసింది. అయితే ఆ సినిమా అనంతరం అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన మహాసముద్రం ఫ్లాప్ అవ్వగా.. చాలా గ్యాప్ తీసుకుని మంగళవారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. తన లక్కీ హీరోయిన్ పాయల్ రాజ్ పుత్ హీరోయిన్‌గా పెట్టి సినిమా తీశాడు. ప్రియదర్శి ఇందులో కథానాయకుడిగా నటించాడు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమాకు సీక్వెల్ రాబోతున్నట్లు అజయ్ భూపతి ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రం త్వరలోనే పట్టాలెక్కబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌లో శ్రీలీల హీరోయిన్ అయితే బాగుంటుందని దర్శకుడు ఆలోచిస్తున్నట్లు సమాచారం. కాగా దీనికి సంబంధించి ప్రస్తుతం వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మొదటి పార్ట్‌లాగే ఇందులో కూడా కథానాయిక గ్రామీణ యువతి పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా ఈ ప్రాజెక్ట్ సంబంధించి మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మంగళవారం ఫస్ట్ పార్ట్ సినిమా కథ విషయానికి వస్తే.. ఊర్లో ప్రతి మంగళవారం అక్రమసంబంధం కలిగివున్న జంట భయంకరంగా హత్యకు గురవుతుంటారు. వారి బండారాన్ని ఓ అగంతకుడు ఊళ్లో ఏదో ఒక గోడమీద రాసి ఆ జంటను చంపుతుంటాడు. ఆ మిస్టరీని ఛేదించటానికి లేడీ ఎస్ఐ రంగంలోకి దిగుతుంది. కానీ ఆ ఊరు సహకరించదు. అసలు ఈ హత్యలు ఎవరు చేస్తున్నారో తెలుసుకోటానికి ఊరుఊరూ నడుంబిగించి రాత్రుళ్లు వెతకడం మొదలుపెట్టింది. ఈ క్రమంలో ఆ ఊరుకి సంబంధించిన ఓ కుర్రాడు గోడమీద రాస్తూ ఊరిజనానికి దొరికిపోతాడు. వాడ్ని తన్నీ స్టేషన్‌కి అప్పజెబుతారు. అయితే, మరణించిన శవాల పోస్ట్‌మార్టం రిపోర్ట్ ప్రకారం చంపింది ఆ దొరికిన కుర్రాడు కాదు. దాంతో అతడ్ని పోలీసులు వదిలేస్తారు. ఇంతకీ ఆ హత్యలకు కారణం ఏంటి? ఎవరు చంపుతున్నారు? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగిలినకథ.



# అమ్మడి ఆస్తులపై జోరుగా చర్చలు..!

## వరుస హిట్స్‌తో జోరు మీదున్న రష్మిక..

ఛలో సినిమాతో తెలుగు ప్రేక్షకులని పలకరించిన అందాల ముద్దుగుమ్మ రష్మిక. అతి తక్కువ కాలంలోనే మంచి క్రేజ్ సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ జోరు ఇటీవల మామూలుగా లేదు. పట్టిందల్లా బంగారమే అవుతుంది. పుష్ప 2తో పెద్ద హిట్ అందుకున్న రష్మిక 'ఛావా' చిత్రంతో మరో భారీ హిట్ తన ఖాతాలో వేసుకుంది. ఇక సల్మాన్ ఖాన్‌తో కలిసి సికిందర్ అనే చిత్రం చేయగా, ఈ మూవీ హిట్ అయితే రష్మిక క్రేజ్ వేరే లెవల్‌లో ఉంటుంది. ప్రస్తుతం అన్ని భాషల ఇండస్ట్రీలోనూ టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలుగుతున్న రష్మికకు సోషల్ మీడియాలోను మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 45 మిలియన్లకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఇటీవల రష్మిక క్రేజ్ పెరగడంతో రెమ్యునరేషన్ కూడా భారీగానే పెంచినట్టు తెలుస్తుంది. పుష్ప 2 సినిమాలో నటించినందుకు రూ. 10 కోట్ల రూపాయల పారితోషికం తీసుకుందట. ఒక్కో సినిమాకు రష్మిక అక్షరాలా నాలుగు కోట్లు రెమ్యూనరేషన్ తీసుకుంటుందనే టాక్. దక్షిణాదిలో ఎక్కువ పారితోషికం తీసుకునే హీరోయిన్స్‌లో రష్మిక ఒకరు. ప్రస్తుతం రష్మిక బాలీవుడ్ కెరీర్ పైనే దృష్టి పెట్టి వరుస సినిమాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా రష్మిక ఆస్తుల చిట్టా ప్రఖ్యాత పోర్బ్స్ నివేదిక బయటపెట్టింది. అమ్మడి వయసు 28 కాగా, ఆస్తి మాత్రం 66 కోట్ల వరకూ సంపాదించింది. అతి త్వరలోనే ఆమె ఆస్తి విలువ 100 కోట్లకు చేరుతుందని పోర్బ్స్ అంచనా వేస్తోంది. ఒకవైపు హీరోయిన్‌గా నటిస్తూనే మరోవైపు బ్రాండ్ అంబాసిడర్ గాను కొనసాగుతూ భారీగానే సంపాదిస్తుంది. వాణిజ్య ప్రకటనల్లో నటించే అవకాశం వచ్చిన వెంటనే ఓకే చేస్తూ భారీ మొత్తం రాబడుతుంది. సోషల్ మీడియా ద్వారా కూడా రష్మికకి భారీగానే ఆదాయం వస్తుందట. రష్మికకు ప్రస్తుతం బెంగళూరులో రూ.8కోట్లు విలువచేసే విలాసవంతమైన బంగ్లాతో పాటు హైదరాబాద్, గోవా, ముంబయి, కూర్గ్ ప్రాంతాల్లో కూడా భారీగా ఆస్తులున్నట్లు తెలుస్తోంది. హైఎండ్ ఆటోమొబైల్స్ అభిమాని అయిన రష్మిక మందాన దగ్గర ఆడి క్యూ3, రేంజ్ రోవర్ స్పోర్ట్, టయోటా ఇన్నోవా, హ్యుందాయ్ క్రెటా, మెర్సిడెస్‌బెంజ్ సిక్లాస్ వంటి లగ్జరీ కార్లు కూడా ఉన్నట్టు తెలుస్తుంది. బాలీవుడ్ హీరోయిన్లను వెనక్కి నెట్టి ముందుకు దూసుకుపోతున్న ఈ భామ చిన్న వయస్సులో ఇన్ని ఆస్తులు కూడబెట్టడం నిజంగా గ్రేట్ అంటున్నారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com